అద్దె చెల్లిస్తారా.. ఖాళీ చేస్తారా?

-ఎస్టేట్ విభాగంపై కమిషనర్ ఇలంబర్తి ఫోకస్
-మున్సిపల్ కాంప్లెక్స్, మోడల్ మార్కెట్‌లపై ఆరా
-బకాయి చెల్లించని 1157 షాపులకు నోటీసులు

హైదరాబాద్, ఫిబ్రవరి 5,ప్రభాతవార్త: ఎస్టేట్ విభాగాన్ని ప్రక్షాళన చేసేందుకు కమిషనర్ ఇలంబర్తి చర్యలు తీసుకుంటున్నారు. ఈనేపథ్యంలో జీహెచ్ఎంసీకి సంబంధించిన మున్సిపల్ మార్కెట్లు, కాంప్లెక్స్‌లు, మోడల్ మార్కెట్లు ఎన్ని ఉన్నాయి? వాటి నుంచి ఎంత ఆదాయం వస్తుంది? పెండింగ్ బకాయిలు ఎంత ఉన్నాయి? వసూలు చేయడానికి అధికా రులు తీసుకుంటున్న చర్యలపై ప్రత్యేక ఫోకస్ పెట్టారు ఈనేపథ్యంలో ఇప్పటికే పలుదఫాలుగా అధికారులతో సమీక్షలు సైతం నిర్వహించారు. లీజు చెల్లించని దుకాణ దారులకు నోటీసులు ఇవ్వాలని చెప్పడంతో ఎస్టేట్ విభాగం అధికారులు చర్యలు వేగవంతం చేశారు. దుకాణాలకు సంబంధించిన అద్దెలను వసూలు చేయడానికి నోటీసులు జారీచేయడంతో పాటు హియరింగ్ కూడా నిర్వహిస్తున్నారు. అలాగే 25 ఏండ్లకు పైగా జీహెచ్ఎంసీ షాపులకు అద్దెకు తీసుకుని ఉంటున్న వారిపై ఫోకస్ పెట్టారు. ఈ దుకాణాలను కొత్తగా ఆక్షన్ వేయాలని నిర్ణయించారు. సదరు దుకాణదారుల నుంచి మొత్తం బకాయిలు వసూలు చేయడంతో పాటు ఖాళీ చేయాలని నోటీసులు జారీచేస్తున్నారు. అయితే జీహెచ్ఎంసీ నిర్వహించే ఆక్షన్ లో వీరికి సైతం అవకాశముంటుందని అధికారులు చెబుతున్నారు.

1,157 షాపులకు నోటీసులు..

ఆరుజోన్ల పరిధిలోని మున్సిపల్ మార్కెట్లు, కాంప్లెక్సుల్లోని 1,157 షాపులకు అధికారులు నోటీసులు జారీచేశారు. ఎల్బీనగర్ జోన్లో కాప్రా సర్కిల్లో రెండు, ఉప్పల్ సర్కిల్ ఒక మున్సిపల్ మార్కెట్ ఉన్నాయి. వాటిలో నాచారం వెజిటేబుల్ మార్కెట్, కుషాయిగూడ వెజి టేబుల్ మార్కెట్, ఉప్పల్ వెజిటేబుల్ మా ర్కెట్లోని 369 మంది నోటీజులు జారీ చేశారు. 67 మందితో హియరింగ్ నిర్వహించారు. దీంతోపాటు కాప్రా సర్కిల్లో సైనిక్‌పురి, నాచారాం, కుషాయిగూడ, ఉప్పల్ సర్కిల్ పరి ధిలో బీరప్పగడ్డ, హబ్సీగూడ స్ట్రీట్ నెం.1, స్ట్రీట్ నెం.8లలో మూడు మున్సిపల్ కాంప్లెక్సులు ఉన్నాయి. వీటిల్లో మొత్తం 118 యూనిట్లకు నోటీసులు జారీచేశారు. మరో 50 మందితో హియరింగ్ నిర్వహించారు.

అలాగే ఖైరతాబాద్ జోన్ పరిధిలోని గోషామహల్ సర్కిల్లో నాలుగు మున్సిపల్ మార్కెట్లు ఉన్నాయి. వాటిలో మంగళ్ హాట్ మార్కెట్, మొజంజాహీ మార్కెట్, అజాద్ మార్కెట్, కంద స్వామి మార్కెట్ ఉన్నాయి. వీటి లో 190 దుకాణాలు ఉన్నాయి. అన్ని దుకాణ దారులకు జీహెచ్ఎంసీ నోటీసులు జారీచేసింది. ఈ దుకాణాలన్నింటికి హియరింగ్ నిర్వహించాల్సి ఉంది. వీటిలో ఏడు మున్సిపల్ కాంప్లెక్సులు ఉన్నాయి. వాటిలో అబిడ్స్ కాంప్లెక్స్, పుత్లీబౌలి, కోఠి మున్సిపల్ బిల్డింగ్, బస్ డిపో మల్టీస్, పుత్లీబౌలి పాత స్టాల్, సారాయి మల్లీస్, సుల్తాన్ బజార్ కాంప్లెక్స్ ఉన్నాయి. వీటిల్లో 218 షాపులు ఉన్నాయి. వీటిన్నింటినికి అధికారులు నోటీసులు జారీ చేశారు.అలాగే

శేరిలింగంపల్లి జోన్ పరిధిలోని శేరిలింగంపల్లి సర్కిల్లో నల్లగండ్ల మార్కెట్, తారానగర్ మార్కెట్, రామచంద్రపురం మా ర్కెట్లలో 201 దుకాణాలు ఉన్నాయి. వీటన్నింటికి నోటీసులు జారీచేశారు. 42 షాపులకు అధికారులు హియరింగ్ నిర్వహించారు. కూకట్పల్లి జోన్ పరిధిలోని కూకట్‌పల్లి సర్కిల్లో మూసాపేట్ ఫిష్ మార్కెట్లోని 38 దుకాణాలకు నోటీసులు జారీచేయడంతో పాటు హియరింగ్ కూడా పూర్తి చేశారు. సికింద్రా బాద్ జోన్ పరిధిలోని సికింద్రాబాద్, బేగంపే ట్ సర్కిళ్ల లో రాంగోపాల్‌పేట్, న్యూబోయి గుడ మార్కెట్, సజ్జన్ లాల్ స్ట్రీట్ మార్కె ట్లోని 40 దుకాణాలకు నోటీసులు జారీచేసి 59 షాపులకు హియరింగ్ పూర్తి చేశారు.

ఏడాదికి రూ.6 కోట్లు టార్గెట్..

జీహెచ్ఎంసీ పరిధిలోని మున్సిపల్ కాంప్లెక్సులు, మున్సిపల్ మార్కెట్లు, మోడల్ మార్కెట్ల ద్వారా ఏడాదికి రూ.6 కోట్ల ఆదాయం రాబట్టుకోవాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఇప్పటి వరకు సుమారు రూ.4 కోట్ల వరకు వసూలయ్యాయని మరో రూ. 2కోట్లు వసూలు కావాల్సిందని అధికారులు చెబుతున్నారు. జీహె చ్ఎంసీ పరిధిలో మోడల్ మార్కెట్లు 635 ఉన్నాయి. 127 మార్కెట్లను అద్దెకిచ్చారు. 154 మోడల్ మార్కెట్లను ఆయా ప్రభుత్వ విభాగాలు, జీహెచ్ఎంసీకి సంబంధించిన ఆఫీసులు, ఇతర అవసరాల కోసం వినియోగిస్తున్నారు. 354 ఖాళీగా ఉన్నాయి.మున్సిపల్ కాంప్లెక్కులు 761 ఉన్నాయి.మార్కెట్లు2,518 ఉన్నాయి.

పర్మిట్‌రూం ఉన్నా..రోడ్డుపైనే తిష్ట

-వైన్స్ ముందే మందుకొడుతున్న మందుబాబులు
-పుట్‌పాత్, సర్వీస్ రోడ్లపైనే సిట్టింగ్
-అటుగా వెళ్ళాలంటే జంకుతున్న మహిళలు
-పట్టించుకోని పోలీస్,ఎక్సైజ్ అధికారులు

హైదరాబాద్, ఫిబ్రవరి 5,ప్రభాతవార్త: నగరంలోని పలువైన్‌షాపుల ముందు మందుబాబులు బహిరంగ మద్యం సేవిస్తూ ప్రజలకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తున్నారు. మద్యంషాపు ముందున్న సర్వీస్ రోడ్డుపైనే మందుబాబులు కూర్చుని మద్యం సేవిస్తున్నారు. సాయంత్రం అయిందంటే చాలు ప్రాంతాలన్నీ జాతర తలపిస్తున్నాయి. అడిగేవారు లేకపోవడంతో మద్యం ప్రియులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని స్థానిక ప్రజలు ఆరోపిస్తున్నారు. వైన్‌షాపుల వెనుకనే సిట్టింగ్ కోసం స్థలం ఉన్నామద్యం సేవించేవారు అక్కడికి వెళ్లకుండా షాపుముందే వారి ద్విచక్రవాహనాలను పార్క్‌చేసి అక్కడే మద్యం తాగుతున్నారు. అయినా షాపుల నిర్వాహకులు పట్టిచుకోక పోవడంతో రోజురోజుకూ బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించే వారి సంఖ్య ఎక్కువవుతందని స్థానిక ప్రజలు అంటున్నారు. అది చాలదన్నట్లుగా సమీపంలోనే గోడలపక్కన మూత్రవిసర్జన చేస్తున్నా ్నరు. దీంతో ఆప్రాంత పరిసరాలు కంపు కొడుతున్నాయని ప్రజలు వాపోతున్నారు. నగంలోని సికింద్రాబాద్, అంబర్‌పేట్, గోల్నాక, కాచిగూడ, దిల్‌షుక్‌నగర్, బోడుప్పల్ ,ఎల్బీనగర్, కొత్తపేట్, ముషీరాబాద్, గాంధీఆసుత్రి సమీపంలోని బోయగూడ ప్రాంతాల్లో ఈపరిస్థితి ఎక్కువగా కనబడుతుంది. సాయంత్రం పూట మహిళలు అటువైపు రోడ్లపైకి రావాలంటే జంకుతున్నారు. పర్మిట్‌రూమ్‌కు స్థలం కేటాయించే నిర్వాహకులు వాహనాలకు మాత్రం పార్కింగ్ కేటాయించటం లేదు. దీంతో పార్కింగ్ ఎక్కడ చేయలో తెలియక రోడ్లపైనే వాహనాలను నిలిపివేస్తున్నారు. దీంతో వాహనదారులు రోడ్లకు ఇరువైపులా వాహనాలను నిలుపుతున్నారు. ఆదీకాక వైన్‌షాప్‌నకు చుట్టుప్రక్కల ఉన్న దుకాణాల ఎదుట వాహనాలు నిలుపుతుండటంతో వ్యాపారాలు చేసుకోలేక పోతున్నామని పలు దుకాణాదారులు వాపోతున్నారు. వైన్స్ షాప్‌ముందు పార్కింగ్ క్రమబద్ధీకరించేందుకు కనీసం మనిషిని కూడా పెట్టండం లేదు.

నిబంధనలు గాలికి..

ఎక్సైజ్ పాలసీ కొత్త నిబంధనల ప్రకారం వైన్స్‌లను ఉదయం 10గంటల నుండి రాత్రి 11గంటల వరకు మాత్రమే తెరిచి ఉంచాలి. ప్రతి వైన్స్‌లో రెండు సీసీకెమేరాలు ఏర్పాటు చేయాలి. బార్‌కోడింగ్ అమలు చేయాలి. ఇందుకోసం ఇంటర్నెట్ సౌకర్యంతో పాటు కంప్యూటర్ ప్రింటర్ తప్పని సరిగా ఉండి మద ్యం కొనుగోలు చేసిన వారికి కంప్యూటర్ బిల్లు తప్పని సరిగా ఇవ్వాలి. ప్రస్తుతం నగరంలో ఎక్కడా ఈ నిబంధనలు అమలు కావడం లేదు. కొన్ని వైన్సుల్లో ముందువైపు మూసివేసి వెనకభాగం షటర్ల కిందినుండి మద్యం ఇస్తున్నారు. మరికొందరు టూవీలర్స్‌లో పెట్టుకొని మద్యం కోసం వచ్చేవారిని కనిపెడతూ వారికి అధిక ధరలకు అర్ధరాత్రివరకు అమ్ముతున్నారు. ఇక నాన్‌డ్యూటీ పెయిడ్ మద్యాన్ని నిరోధించేందుకు బార్‌కోడ్ విధానం అమలు చేయాల్సి ఉంది. దీంతో (ఒక కాటన్‌బాక్స్‌లో)ఎన్ని బాటిల్స్ వచ్చాయి. ఎన్ని అమ్ముడు పోయాయనేది స్పష్టంగా తెలుస్తుంది. మద్యం కొన్న వారికి బార్‌కోడ్ నమోదు చేసి కంప్యూటర్ బిల్లు ఇస్తే ఎమ్మార్పీ ధర అమలయ్యే వీలుంది. ఎక్కువ ధర తీసుకోకుండా నిరోధించచ్చు. మరోవైపు ఎంత మద్యం విక్రయించారో ఎక్సైజ్ అధికారులకు ఎప్పటికప్పుడు తెలిసిపోతుంది.కొందరు మందుబాబులు మద్యం కొనుగోలు చేసి పర్మిట్‌రూమ్‌లలోకి వెళ్లకుండా బహిరంగ మద్యపానానికి పాల్పడుతున్నారు. చుట్టుప్రక్కల ఉన్న దుకాణాల ముందు కూర్చొని సేవిస్తున్నారు. దీంతో వారి ఆగడాలకు అడ్డూ అదుపు లేకుండా పోతుందని స్థానికుల వాపోతున్నారు. రాత్రి అయితే చాలు మద్యం దుకాణా ల ముందు నుండి వెళ్లాలంటే జంకుతున్నామని వాపోతున్నారు. వైన్‌షాప్ పరిసర ప్రాంతాలు రాత్రయితే అసా ంఘీక కార్యకలాపాలకు అడ్డాలుగా మారుతూన్నాయని ప్రజలు ఆందోళన చెందుతున్నారు.

సమిష్టి కృషితో వ్యవసాయ వర్సిటీ స్థాయిని పెంచాలి

-ఉపకులపతి ఆల్దాస్ జానయ్య

సమావేశంలో మాట్లాడుతున్న ఉపకులపతి ఆల్దాస్ జానయ్య

అత్తాపూర్ ఫిబ్రవరి5,ప్రభాతవార్త : పూర్తి ప్రతిభ, సమర్థత, అనుభవాల ఆధారంగా విశ్వవిద్యాలయ అధికారుల నియామకం జరిపినట్లు ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆల్దాస్ జానయ్య తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా అధికారుల నియామకం విషయంలో తనకు పూర్తి స్వేచ్ఛనిచ్చారని ఎటువంటి ఒత్తిళ్లు, ప్రభావాలు లేకుండా నియామకాలు పూర్తి చేసినట్లు వివరించారు. ఇటీవల నియమితులైన విశ్వవిద్యాలయ అధికారులు, ఇతర ఉన్నత అధికారుల పరిచయ కార్యక్రమం రాజేంద్రనగర్ లోని వ్యవసాయ విశ్వవిద్యాలయ ఆడిటోరియంలో బుధవారం జరిగింది. ఉపకులపతి జానయ్య వీరందరినీ సమావేశానికి హాజరైన బోధన, బోధనేతర సిబ్బంది, విద్యార్థినీ, విద్యార్థులకు పరిచయం చేశారు. అనేక ఏళ్ల తర్వాత పూర్తిస్థాయి విశ్వవిద్యాలయ అధికారులని నియమింప చేసే అవకాశం తనకు లభించిందన్నారు. ఈ కొత్త బృందం "మంచి భవిష్యత్తుకి కొత్త ఆశలు" కల్పిస్తుందని జానయ్య అన్నారు. కొన్ని విభాగాల్ని పునర్వ్యవస్థీకరించడం ద్వారా విశ్వవిద్యాలయాన్ని మరింత ప్రగతి పథంలోకి తీసుకెళ్లడానికి ప్రయత్నిస్తున్నామన్నారు. రానున్న ఏళ్ళల్లో దేశంలో 10 అత్యుత్తమ వ్యవసాయ విశ్వవిద్యాలయాల్లో (పీజేటీఎయూ) స్థానం సాధించడానికి అందరము కలిసి పనిచేయాలని పిలుపునిచ్చారు. బోధన, బోధనేతర సిబ్బంది నిరంతర శిక్షణ, అధ్యయనం, సానుకూల దృక్పథంతో, నిజాయితీ, అంకితభావంతో పనిచేస్తే ఆ లక్ష్యాన్ని సాధించడం సాధ్యమేనని ఆయన అభిప్రాయపడ్డారు. అంతిమంగా రైతాంగ సంక్షేమం పరమావధిగా ప్రతి ఒక్కరూ పనిచేయాలని ఆల్దాస్ జానయ్య పిలుపునిచ్చారు. ఉపకులపతి సూచనలు, సలహాలతో విశ్వవిద్యాలయ స్థాయిని మరింత పెంచేందుకు కృషి చేస్తానని రిజిస్ట్రార్ జి .ఈ .సి హెచ్ . విద్యాసాగర్ స్పష్టం చేశారు. నిజాయితీ, చిత్తశుద్ధితో ఇన్నేళ్లు బాధ్యతలు నిర్వర్తించడం వల్లనే నేడు తనకీ అవకాశం వచ్చిందని భావిస్తున్నానని ఆయనన్నారు. ఈ సందర్భంగా తమ అనుభవాలు, భవిష్యత్ ప్రణాళికలు గురించి కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు డీన్ ఆఫ్ అగ్రికల్చర్ డాక్టర్.కె ఝాన్సీ రాణి, డైరెక్టర్ ఆఫ్ రీసెర్చ్ డాక్టర్ ఎం. బలరాం, డైరెక్టర్ ఆఫ్ ఎక్స్టెన్షన్ డాక్టర్ ఎం. యాకాద్రి, డీన్ ఆఫ్ పీజీ స్టడీస్ డాక్టర్ కె .బి ఈశ్వరి, డీన్ ఆఫ్ స్టూడెంట్ అఫైర్స్ డాక్టర్ సి .హె చ్ వేణుగోపాల్ రెడ్డి, సెంటర్ ఆఫ్ డిజిటల్ అగ్రికల్చరల్ డైరెక్టర్ డాక్టర్ బి. బాలాజీ నాయక్, ప్లానింగ్ అండ్ మానిటరింగ్ సెల్ డైరెక్టర్ డాక్టర్ జె. శశికళ, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ డాక్టర్ ఎం . మల్లారెడ్డి, డైరెక్టర్, సెంటర్ ఫర్ హ్యూమన్ రిసోర్సెస్ డెవలప్మెంట్ డాక్టర్ కె . సురేష్, డైరెక్టర్, ఇంటర్నేషనల్ ప్రోగ్రామ్స్ డాక్టర్ వి . రాములు, డైరెక్టర్, సెంటర్ ఫర్ నేచురల్ రిసోర్స్ అండ్ ఎన్విరాన్మెంట్ డాక్టర్ కె .పి వాణి, డైరెక్టర్, అగ్రికల్చరల్ రీసెర్చ్ ఇన్స్టిట్యూట్ డాక్టర్ జి . శ్రీనివాస్ లు తమ అనుభవాలు, భవిష్యత్ ప్రణాళికలను గురించి వివరించారు. ఈ సందర్భంగా గతంలో విశ్వవిద్యాలయ అధికారులుగా పనిచేసిన డాక్టర్ జెల్లా సత్యనారాయణ, డి. శివాజీ లని సన్మానించారు. వారి సేవల్ని కొనియాడారు.

రాయదుర్గంలో యువకుడి ఆత్మహత్య
- ప్రేమ వ్యవహారమే కారణం

గచ్చిబౌలి, ఫిబ్రవరి 3 ప్రభాతవార్త

ప్రియురాలికి, స్నేహితుడికి వీడియో కాల్ చేసిన ఓ యువకుడు ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన రాయదుర్గం పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. గతకొన్ని రోజులుగా ప్రియురాలితో ఏర్పడిన మనస్పర్థల కారణంగా ఇద్దరు మాట్లాడుకోవడం లేదని, ఇదే వేదనతో ఆత్మహత్య కు పాల్పడి ఉంటాడని పోలీసులు అనుమానిస్తున్నారు. రాయదుర్గంలో చోటు చేసుకున్న ఈ సంఘటనకు సంబంధించిన వివరాలు పోలీసుల కథనం ప్రకారం... ఒరిస్సా రా ష్ట్రం గంజాం జిల్లాకకు చెందిన ధర్మ ప్రదాన్(29) పనికోసం గత పదిహేను రోజుల క్రితం నగరానికి వచ్చి రాయదుర్గంలో నిర్మాణంలో ఉన్న అపర్ణా కన్‌స్ట్రక్షన్స్‌లో క్రేన్ ఆపరేటర్‌గా పనిచేస్తున్నాడు. అపర్ణా కన్‌స్ట్రక్షన్స్‌లోనే ఉన్న లేబర్ కాలనీలో నివాసం ఉంటున్నాడు. కాగా ధర్మ ప్రధాన్ ఒడిస్సాలోనే నివాసం ఉండే ఓ యువతితో గతకొంత కాలంగా ప్రేమలో ఉన్నాడు. వీరు ఇద్దరి మధ్య ఏర్పడిన మనస్పర్థల కారణంగా గతకొన్ని రోజులుగా ఇద్దరు మాట్లాడుకోవడం లేదు. ఈ క్రమంలో మనస్థాపానికి గురైన ధర్మ ప్రదాన్ మంగళవారం సాయంత్రం 5 గంటల ప్రాంతంలో ఒడిస్సాలో ఉన్న యువతికి, నార్సింగిలో ఉండే తన స్నేహితుడికి వీడియో కాల్ చేసి తాను ఆత్మహత్య చేసుకుంటున్నాని చెప్పి ఫోన్ కట్ చేశాడు. అనంతరం తాను నివాసం ఉంటున్న గదిలోనే తన చేతిని కత్తితో కోసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. కొద్దిసేపటి తరువాత విషయం గమనించిన లేబర్ కాలనీ నిర్వాహకులు రాయదుర్గం పోలీసులకు సమాచారం అందించారు. సంఘటనా స్థలికి చేరుకున్న రాయదుర్గం పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆసుపత్రికి తరలించి, కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు. ధర్మ ప్రధాన్ ఫోన్‌ను పరిశీలించిన అనంతరం ఆత్మహత్యకు ప్రేమ వ్యవహారమే కారణమని పోలీసులు అంచనాకు వచ్చారు.

చెరువు కట్టపై ఉరి వేసుకొని వ్యక్తి ఆత్మహత్య

సరూర్‌నగర్, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త: బహిరంగ ప్రదేశంలో చెట్టుకు ఉరివేసుకొని ఓ వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ సంఘటన హైదరాబాద్ నగర శివార్లలోని మీర్‌పేట్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. ఇన్స్‌పెక్టర్ కీసర నాగరాజు కథనం ప్రకారం మీర్‌పేట్ ఓల్డ్ విలేజ్‌లో నివాసం ఉంటున్న ప్లంబర్ పని చేసే ముక్కెర్ల వెంకటేశ్ (50) గత కొంత కాలంగా మద్యానికి బానిసయ్యాడు. అయితే సుమారు నెల రోజుల నుండి స్థానిక మంత్రాల చెరువు వద్దనున్న టాయిలెట్స్ ప్రాంతంలో ఒంటరిగా ఉంటున్నాడు. ఈ క్రమంలో బుధవారం 11 గంటల సమయంలో చెరువు కట్టపై ఉన్న ఓ చెట్టుకు తాడుతో ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ నేపథ్యంలో సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా ప్రాంతానికి చేరుకొని పంచనామా జరిపి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా మార్చురీకి తరలించారు. మృతుని భార్య వాణి ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసును నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. అయితే వెంకటేశ్ మృతికి గల కారణాలు తెలియాల్సి ఉంది.

సాయి రామ్ సైకిల్ స్టోర్‌లో అగ్నిప్రమాదం..

పేట్ బషీరాబాద్, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త

పేట్ బషీరాబాద్ పోలీసు స్టేషన్ పరిధిలో గల ధూలపల్లి విలేజ్ లోని గవర్నమెంట్ స్కూల్ దగ్గర గల సాయి రామ్ సైకిల్ స్టోర్‌లో మంటలు చెలరేగాయి. స్థానిక ప్రజలు గమనించి డైల్ 100కి కాల్ చేసి తెలుపగ, వెంటనే పోలీసులు అక్కడికి చేరుకుని ఫైర్ ఇంజిన్ స్టాఫ్ సహాయంతో మంటలను ఆర్పివేశారు. ఈ ప్రమాదంలో సైకిల్ ఓనర్ రతన్ లాల్‌కి, అతని హెల్పర్‌కి స్వల్ప గాయాలయ్యాయి. ఈ ప్రమాదం షార్ట్ సర్క్యూట్ వాళ్ళ గాని లేదా గ్యాస్ రీఫిల్లింగ్ చేయడం ద్వారా గాని సంభవించి ఉండవచ్చునని అక్కడ ఉన్న ప్రత్యక్ష సాక్షుల ద్వారా తెలుస్తోంది. ఈ ప్రమాదానికి సంబంధించి మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

బిఆర్ఎస్ విప్‌గా క్రియాశీలక పాత్ర పోషిస్తా : కెపి వివేకానంద

జీడిమెట్ల, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త

పార్టీ అధినేత కెసిఆర్‌ను కలిసిన కేపి వివేకానంద

తమకు విప్‌లుగా అవకాశమిచ్చిన సందర్భంగా బుధవారం బిఆర్ఎస్ అధినేత కేసీఆర్‌ని శాసన మండలిలో బిఆర్ఎస్ పార్టీ విప్, మాజీ మంత్రి సత్యవతి రాథోడ్, శాసన సభలో పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి వివేకానంద గౌడ్‌లు మర్యాద పూర్వకంగా కలిసి ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా వారికి కేసీఆర్ శుభాకాంక్షలు తెలిపారు.

ఇంట్లో దీపాన్ని వెలిగించే ఇల్లాలే అభ్యున్నతికి సోపానం
- ప్రభుత్వ పూర్వ సలహాదారు డా. కె.వి.రమణాచారి

ప్రఖ్యాత గాయని సంజనను సత్కరిస్తున్న రమణాచారి, కృష్ణచైతన్య, కృష్ణమాచారి తదితర అతిథులు

రవీంద్రభారతి, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త : ప్రతీయింటా మనమంతా క్షేమంగా బాగుండాలని కోరుకుంటూ ఇంట్లో దీపం వెలిగించి భగవంతుడిని నిత్యం ప్రార్థించే ఇల్లాలే అభ్యున్నతికి సోపానమన్న తెలంగాణ ప్రభుత్వ పూర్వ సలహాదారు డా. కె.వి.రమణాచారి నేటి స్వలాభమే పరమావధిగా స్వార్థమే గొప్ప లక్షణంగా సాగుతున్న వ్యవస్థలో ఈలోకం కోసం మంచి పనులతో కృషిచేయాలన్న సంకల్పంతో కృష్ణమాచారి శ్రద్ధ ఫైన్ ఆర్ట్స్ అకాడమీని ప్రారంభించడం ఒకెత్తు అయితే సంజన, శ్రద్ధలను ఇద్దరినీ చేర్చి ఏర్పరచడం ఆయన గొప్పమేథస్సుకు నిదర్శనమని అభినందించారు. ఈ సంస్థ మున్ముందు ఎంతో వెలుగులోకి వచ్చి మంచి సాహిత్య, సంగీత, నృత్య, నాటక, చిత్రకళ తదితర ఫైనార్ట్స్ కళలన్నింటినీ గొప్పగా ప్రోత్సహిస్తూ తరతరాలకు అందించాలని ఆకాంక్షించారు. రవీంద్రభారతి ప్రధాన మందిరంలో రాష్ట్ర దేవాదాయశాఖకు చెందిన కృష్ణమాచారి నేతృత్వంలో భారతీయ శాస్త్రీయ, సంప్రదాయ, జానపద తదితర కళలను, ఆయా కళాకారులను ప్రోత్సహించాలన్న తత్సంకల్పంతో ఆవిర్భవిస్తున్న శ్రద్ధ ఫైన్ ఆర్ట్స్ అకాడమీని ముఖ్యఅతిథిగా విచ్చేసిన డా. కె.వి.రమణాచారి శుభహస్తాలతో ప్రముఖ సినీగాయకులు కృష్ణచైతన్య, సంజన భరద్వాజ్‌లతోపాటు వైద్యనాథరావు, ఉపేంద్రశర్మ, డా. వి.వి.రామారావు తదితరులతో కలిసి జ్యోతిప్రకాసనంచేసి లాంఛనంగా ప్రారంభించి ప్రముఖులు డా. వేలు ఆనందచారి, సిరిస్వామి, పి.రవీందర్‌రాజు, సుదర్శనాచార్యులు, సంజన భరద్వాజ్‌లను ఆవిర్భావ సభలోనే ఘనంగా సత్కరించుకోవాలన్న సత్కార్యాన్ని నిర్వహించడం శ్లాఘనీయమని సంస్థ నిర్వాహకులను, సన్మానగ్రహీతలను అభినందించారు. ఈసంస్థ అభ్యున్నతికి ప్రతీఒక్కరూ సహకరించాలని కోరుతూ శుభాశీస్సులందజేశారు.

నేడు త్యాగరాయ గానసభకు గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ రాక

చిక్కడపల్లి, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త: రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ గురువారం చిక్కడపల్లి శ్రీ త్యాగరాయ గానసభలో తేజస్విని కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించే 'దాశరథి పురస్కారాల ప్రదానం' కార్యక్రమంలో పాల్గొంటారని అసోసియేషన్ వ్యవస్థాపకులు ఎస్‌బి.సుధాకర్, ప్రధాన కార్యదర్శి రాణి సుధాకర్ వివరించారు. దాశరథి కృష్ణమాచార్య శతజయంతి మహోత్సవం సందర్భంగా జరిగే ఈ కార్యక్రమంలో జీవిత సాఫల్య పురస్కారాన్ని డిఆర్‌డిఎల్ డైరెక్టర్ డాక్టర్ జిఎ.శ్రీనివాసమూర్తికి అందించబోతున్నామని, ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక శాఖమంత్రి జూపల్లి కృష్ణారావు, బిజెపి జాతీయ నేత పి. మురళీధర్‌రావు, ఎపి అధికారభాషా సంఘం పూర్వ అధ్యక్షుడు డాక్టర్ పి. విజయబాబు, ప్రముఖ సాహితీవేత్త డాక్టర్ ఓలేటి పార్వతీశం తదితరులు పాల్గొంటారు.

హెబ్రోన్ చర్చ్ ప్రతిష్టకు భంగం కలిగించొద్దు
-ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠాగోపాల్

హెబ్రోన్‌చర్చ్ ఆవరణలో జరిగిన సొసైటీ, ట్రస్ట్ సభ్యుల సమావేశంలో పాల్గొన్న ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠాగోపాల్

చిక్కడపల్లి, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త: గత కొంతకాలంగా గోల్కొండ క్రాస్‌రోడ్స్‌లో ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన హెబ్రోన్ చర్చ్‌లో జరుగుతున్న ప్రతిష్టంభనకు బుధవారం తెరపడింది. పరిపాలన, ఆరాధనకు సంబంధించినటువంటి విషయాలలో సొసైటీ, ట్రస్ట్ వారి ఇరువురి మధ్య ఉన్నటువంటి సమస్యలను కోర్టు ద్వారా పరిష్కరించుకోవడం జరిగింది. ఇదే సమయంలో బుధవారం ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠాగోపాల్, బిఆర్ఎస్ యువనేత ముఠాజైసింహా, క్రిస్టియన్ జెఎసి చైర్మన్ సాల్మన్ రాజు, కృపాధానం అదేవిధంగా ఇటు సొసైటీ సభ్యులు బ్రదర్ కురియన్, రాగి పీటరాచారి, ట్రస్ట్ కు సంబంధించినటువంటి సభ్యులు ఎఫ్‌సిఎస్ పీటర్, మిగితా కమిటీ సభ్యుల సమక్షంలో కూర్చొని మళ్లీ చర్చి విషయంలో గానీ అడ్మినిస్ట్రేషన్ కి సంబంధించిన విషయాలలో గాని ఎటువంటి ఇబ్బందులు రాకుండా ఇరువురు కలిసిపోయి హెబ్రోన్ చర్చికి మంచి పేరు తీసుకొని రావాలని నిర్ణయించారు. సమాజంలో క్రైస్తవులకు ఒక మంచి పేరు ఉందని, ఆ పేరుని చెడగొట్టకుండా సమాజానికి మార్గదర్శకంగా నిలబడి సంఘాన్ని స్థాపించిన బ్రదర్ భక్త సింగ్ పేరుని నిలబెట్టడంతో పాటు ఆయన ఆశయాలను ఆచరణలో పెట్టాలని ఎమ్మెల్యే సూచించారు. తెలంగాణ, ఆంధ్రాలో సుమారు పదివేల వరకు హెబ్రోన్ చర్చిలు ఉన్నాయని, వారందరు కూడా సంతోషంగా ఉండాలని కోరుకుంటూ నేడు చర్చ్ ప్రధాన కార్యాలయంలో ఇరువర్గాలు సామరస్యంగా కలిసిపోయిన సందర్భంగా వారిని అభినందించి , మళ్లీ బయటి వారి జోక్యం హెబ్రోన్ చర్చ్ కి సంబంధించిన సొసైటీ, ట్రస్ట్ సభ్యులపై వుండకుండా అందరూ ఐక్యంగా వుండి సమాజానికి మంచి పేరు తీసుకుని రావాలని కోరారు.

కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్ ప్రజలకు ఉపయోగకరం లేదు

అంబేద్కర్ విగ్రహం ఎదుట నిరసన ప్రదర్శన చేస్తున్న కార్మిక సంఘాల నాయకులు

సైఫాబాద్, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త: కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 4 లేబర్

సిఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేసిన మహేశ్వర్ రెడ్డి

సిఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేస్తున్న జక్కుల మహేశ్వర్ రెడ్డి తదితరులు

కంటోన్మెంట్,ఫిబ్రవరి 5 ప్రభాతవార్త: కంటోన్మెంట్ బోయిన్‌పల్లి పెద్ద తోకట్టకు చెందిన అనసూయ,ఉమా నగర్‌కు చెందిన ఎండి. అఫ్సర్, పెన్షన్‌లైన్‌కు చెందిన రఫీక్ బేగం అనే ముగ్గురు అనారో గ్యంతో బాధపడుతున్నారు. మాజీ మంత్రి, మేడ్చెల్ ఎమ్మెల్యే సి.హెచ్.మల్లారెడ్డి కోటా ద్వారా మంజూరైన సిఎం.ఆర్. ఎఫ్.చెక్కులను బుధవారం కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్య క్షుడు జక్కుల మహేశ్వర్ రెడ్డి చేతుల మీదుగా మంజూరైన సిఎం.ఆర్.ఎఫ్.చెక్కులను అందజేశారు.

వికలాంగులను విస్మరించిన కేంద్ర ప్రభుత్వం

-డెవలప్మెంట్ సొసైటీ ఫర్ ద డీఫ్ జాతీయ కన్వీనర్ కన్వీనర్ ప్రసాద్

చిక్కడపల్లి, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త: కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలాసీతారమన్ ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్లో వికలాంగులకు చోటు లేకుండా చేసే బడ్జెట్ ఉందని డెవలప్మెంట్ సొసైటీ ఫర్ ద డీఫ్(డిఎస్‌డి) జాతీయ కన్వీనర్ కన్వీనర్ వల్లభనేని ప్రసాద్ తీవ్రస్థాయిలో విమర్శించారు. మంగళవారం డిఎస్‌డి కేంద్ర కార్యాలయంలో కో కన్వీనర్లు వి.భారతి, వెంకటేష్ గౌడ్‌తో కలిసి మాట్లాడారు. గత కొన్ని సంవత్సరాల నుంచి రూ.300 రూపాయలుగా పింఛన్ వస్తున్న దానిలో రూపాయి కూడా పెరగకపోవడంతో వికలాంగుల సమస్యలను మరోసారి విస్మరించినట్టుగా కనిపిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇటీవలనే ఢిల్లీలో వికలాంగుల సంక్షేమం జాతీయ అధికారిని కలిసి వికలాంగుల సమస్యలను వారికి దృష్టికి తీసుకువెళ్లినా కూడా మార్పు రాకపోవడాన్ని చూస్తే కేంద్ర ప్రభుత్వంపై వికలాంగుల సమస్యల పైన జాతీయస్థాయిలో మరో ఉద్యమానికి శ్రీకారం చుట్టబోతున్నట్లు వెల్లడించారు. వికలాంగుల సమస్యలను పట్టించుకోని కేంద్ర ప్రభుత్వంపై మరో ఉద్యమం త్వరలోనే ఉంటుందని, ఉద్యమ కార్యచరణను త్వరలో ప్రకటిస్తామని తెలిపారు. త్వరలో జరిగే వివిధ ఎన్నికల్లో తమ ఓటు హక్కుతో ప్రభుత్వాలకు బుద్ధి చెబుతామని హెచ్చరించారు. ఏళ్ల తరబడి జాతీయస్థాయిలో వికలాంగుల సమస్యల పై చిత్తశుద్ధి లేదని కేంద్ర ప్రభుత్వం తీరు మరోసారి బయటపడిందని అన్నారు.

బిజెపి బలోపేతానికి కృషి చేయాలి

-కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి

భరత్‌గౌడ్‌ను సత్కరిస్తున్న కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి

చిక్కడపల్లి, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త:

నగరంలో బిజెపి మరింత బలోపేతం కోసం కార్యకర్త, నాయకులు పనిచేయాలని కేంద్ర బొగ్గుగనుల శాఖ మంత్రి, బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు జి.కిషన్‌రెడ్డి అన్నారు. బుధవారం బిజెపి బిజెపి సికింద్రాబాద్ మహాంకాళి జిల్లా అధ్యక్షుడిగా ముషీరాబాద్ నియోజకవర్గానికి చెందిన బిజెవైఎం పూర్వ రాష్ట్ర అధ్యక్షుడు గుండ గౌని భరత్‌గౌడ్ నియమితులయ్యారు. ఈ సందర్భంగా మర్యాద పూర్వకంగా కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డిని భరత్‌గౌడ్ కలిసారు. అనంతరం సత్కరించారు. ఈ కార్యక్రమంలో సికింద్రాబాద్ మహాంకాళి జిల్లా పూర్వ అధ్యక్షుడు శ్యాంసుందర్‌గౌడ్, బిజెపి రాష్ట్ర నేత కిరణ్‌కుమార్, గడ్డం నవీన్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా భరత్‌గౌడ్ మాట్లాడుతూ ఈ పదవి తనపై మరింత బాధ్యత పెంచిందని, పార్టీ పటిష్టత కోసం అంకితభావంతో చేసిన సేవలకు గుర్తింపు లభించిందన్నారు. తనకు పదవి కల్పించినందుకు కేంద్ర మంత్రి, పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు జి.కిషన్‌రెడ్డి, పార్టీ ఇంచార్జ్ బన్సాల్, రాజ్యసభ సభ్యుడు డాక్టర్ కె.లక్ష్మణ్, కేంద్ర మంత్రి బండి సంజయ్‌లకు కృతజ్ఞతలు తెలిపారు.

ఏకసభ్య కమిషన్ నివేదిక అభినందనీయం

శేరిలింగంపల్లి, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త

సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు అనంతరం రాష్ట్ర ప్రభుత్వం నియమించిన ఏకసభ్య కమిషన్ ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా నివేదిక సమర్పించటం అభినందనీయమని బిహెచ్ఈఎల్ తెలంగాణ షెడ్యూల్డ్ కాస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు సురేందర్ అన్నారు. మూడు దశాబ్దాలుగా ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ చేసి పోరాట ఫలితమేనని కొనియాడారు. ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా ఏకసభ్య కమిషన్ నివేదిక ఇవ్వడంపై భెల్ ఎస్‌సీ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈసందర్భంగా సురేందర్ మాట్లాడుతూ.. ఏకసభ్య కమిషన్ నివేదికతో పాటు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కూడా అనుకూలంగా వర్గీకరణకు సానుకూలంగా స్పందించి ప్రకటన చేయటం శుభపరిణామమన్నారు. ప్రభుత్వం చేసిన వర్గీకరణ కేటగిరీలు ఏబీసీ అందులో చేర్చిన కులాల విధానం న్యాయంగా జరగలేదన్నారు. జనాభా ప్రాతిపదికన చూసినా,వెనుకబాటుతనం కోణంలో చూసినా బీ కేటరిగిలో 11శాతం ఇవ్వాల్సి ఉండగా 9శాతమే ప్రకటించటం సరైనది కాదన్నారు, ఏ కేటగిరిలో అత్యంత వెనుకబాటు తరగతికి చెందిన వారు ఉండాల్సి ఉండగా ఏ కేటగిరలో కొన్ని అభివృద్ధి చెందిన కులాలను చేర్చటం బాధాకరమన్నారు. తక్షణమే ఏ కేటగిరిలో అత్యంత వెనుకబాటుకు గురైన వారికి మాత్రమే ప్రాధాన్యతగా చేర్చాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా 15లక్షల జనాభా ఉన్న సి కేటగిరికి 5శాతం కల్పించినప్పుడు 32లక్షలు కలిగి ఉన్న బి కేటగిరికి 11శాతం ఇవ్వాల్సిందేనని సురేందర్ డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే మరోసారి ఏబీసీ కేటగిరిలను పరిశీలించి న్యాయంగా సవరణ చేయాలని కోరారు.

ఎస్‌పిడిసిఎల్ సిఎండిని కలిసిన రాష్ట్ర విద్యుత్ కాంట్రాక్టర్ల అసోసియేషన్ ప్రతినిధులు

ఎస్‌పిడిసిఎల్ సిఎండి మహ్మద్ ముషారఫ్ ఫారుఖీని కలిసిన అసోసియేషన్ కాంట్రాక్టర్ల అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఎస్‌కె.మాజీద్

చిక్కడపల్లి, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త:

రాష్ట్ర విద్యుత్ కాంట్రాక్టర్ల అసోసియేషన్ ప్రతినిధులు బుధవారం ఎసదరన్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ మహ్మద్ ముషారఫ్ ఫారుఖీను కలిశారు. ఈసందర్భంగా అసోసియేషన్ ఆధ్వర్యంలో రూపొందించిన నూతనసంవత్సర డైరీని అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఎస్‌కె.మాజీద్ నేతృత్వంలో ప్రతినిధులు శ్రీను నాయక్, తరుణ్ , ఆసిఫ్, శ్రీనివాస్‌గౌడ్‌లతో కలిసి అందించారు. అసోసియేషన్‌కు సంబంధించి, విద్యుత్తు కాంట్రాక్టర్ల సమస్యల పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

ఎస్సీ ఉపకులాల వర్గీకరణపై కాంగ్రెస్ సర్కార్ మాట నిలబెట్టుకుంది : జగదీశ్వర్‌గౌడ్

శేరిలింగంపల్లి, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త

ఎస్‌సీ ఉపకులాల వర్గీకరణపై కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట నిలబెట్టుకుందని శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్‌పార్టీ ఇంచార్జి వి.జగదీశ్వర్‌గౌడ్ అన్నారు. సామాజిక,ఆర్థిక,విద్యా,ఉపాధి,రాజకీయ,కులగణన (సమగ్ర ఇంటింటి కుటుంబసర్వే 2024) సర్వేకు,జస్టిస్ షమీమ్ అక్తర్ నేతృత్వంలోని ఏకసభ్య కమిషన్ నివేదికలోని కీలకమైన మూడు అంశాలకు మంత్రి మండలిలో ఆమోదించి, శాసనసభలో ప్రకటన చేసిన నేపథ్యంలో శేరిలింగంపల్లి నియోజక వర్గ కాంగ్రెస్‌పార్టీ ఇంచార్జి జగదీశ్వర్‌గౌడ్ ఆధ్వర్యంలో నియోజక వర్గ కాంగ్రెస్ నాయకులతో కలిసి చందానగర్‌లోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా జగదీశ్వర్ గౌడ్ మాట్లాడుతూ..ప్రజాపాలనకు నిజమైన నిదర్శనం,ఇచ్చిన మాటకు కట్టుబడి కాంగ్రెస్‌పార్టీ పనిచేస్తుందనడానికి తార్కానమే ఎస్సీ వర్గీకరణయని అన్నారు. బడుగు, బలహీనవర్గాలు, ఎస్‌సీ,ఎస్టీ,మైనార్టీల సంక్షేమం, అభివృద్ధే ధ్యేయంగా కాంగ్రెస్‌పార్టీ పనిచేస్తుందన్నారు. ఎన్నికలకు ముందు కాంగ్రెస్‌పార్టీ మేనిఫెస్టోలో పెట్టిన విధంగా కాంగ్రెస్ అధికారంలోనికి రాగానే కుల గణన సర్వే ద్వారా బడుగు,బలహీన వర్గాలకు అన్ని వర్గాలు తెలుసుకునే విధంగా తెలంగాణ శాసనసభ కులగణన ఆమోదించటం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో

ఎస్‌సీ వర్గీకరణపై కాంగ్రెస్‌ప్రభుత్వనిర్ణయాన్ని స్వాగతిస్తూ టపాసులు వాయిస్తూ హర్షం వ్యక్తం చేసిన కాంగ్రెస్‌నేతలు జగదీశ్వర్‌గౌడ్ తదితరులు

శేరిలింగంపల్లి కాంగ్రెస్ నాయకులు రాములుగౌడ్,బాలింగ్ యాదగిరి గౌడ్,వీరేందర్‌గౌడ్, కనకమామిడి నరేందర్, శేఖర్ ముదిరాజ్, మన్నెపల్లి సాంబశివరావు, ఉరిటి వెంకట్రావు,ప్రభాకర్‌రెడ్డి, కట్ల శేఖర్‌రెడ్డి, వల్లపు సురేందర్,రాజేందర్‌గౌడ్,పట్వారి శశిధర్, గఫూర్, విజయ భాస్కర్‌రెడ్డి,డివిజన్ అధ్యక్షులు బాష్పకయాదగిరి, శ్యామ్ ,కృష్ణ,శ్రీనివాస్‌గౌడ్,జహాంగీర్, యాదయ్య,రవికుమార్, రామచందర్,యలమంచి ఉదయ్‌కిరణ్,సత్తిరెడ్డి, పద్మా రావు,నయిమ్,రాజేశ్,యాదగిరి,వెంకటేశ్, హనుమంత్ ,జవీద్,శ్రీనివాస్‌రెడ్డి,లక్ష్మన్,భరత్,బాలరాజ్,సత్యనారాయణయాదవ్,కృష్ణయాదవ్,అస్లం,శివగౌడ్,జగదీశ్,శేరిలింగంపల్లి యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు నితిన్‌గౌడ్, ఆదిత్య ముదిరాజ్,మదు,వెంకటేశ్,మహిళా నాయకులు సునీతరెడ్డి కల్పన,ఏకాంత్,లక్ష్మీ,శిరిష,సతుర్,జయ,శివాని,శాంత,సావిత్రి,జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

దేశ చరిత్రలోనే కులగణన చారిత్రాత్మక నిర్ణయం

-బీసీ స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ నూతి శ్రీకాంత్ గౌడ్

హైదరాబాద్, ఫిబ్రవరి 5,ప్రభాతవార్త:

తెలంగాణ చేపట్టిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే దేశంలోనే ఒక చారిత్రాత్మకమైన నిర్ణయం అని బిసి స్టేట్ ఫైనాన్స్ కార్పోరేషన్ చైర్మన్ శ్రీకాంత్ గౌడ్ పేర్కొన్నారు. ఈమేరకు బుధవారం మీడియాకు ఒక ప్రకటన విడుదల చేస్తూ ఇచ్చిన మాట ప్రకారం అధికారంలోకి వచ్చిన వెంటనే బలహీన వర్గాల జనాభా గణాంకాలపై చర్యలు చేపట్టడం ఆనందకరమని ఈ సర్వే నివేదికకు పూర్తి చట్టబద్ధత కల్పించాలని ఉద్దేశంతో కమిషన్ ఇచ్చిన నివేదికను మంత్రి మండలి అమల్లోకి తెచ్చిందన్నారు. రాష్ట్రంలో నవంబర్ 6,2024న సర్వే ప్రారంభించగా 25 డిసెంబర్ 2024 నాటికి పూర్తి అయ్యిందని 50 రోజులు సర్వే ముగిసిందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 46.25 ఉన్న బీసీలు మైనార్టీలలోని బీసీలు కలుపుకొని 56.33 ఉండడం బీసీలందరికీ సమాజంలో సముచితమైన గౌరవ స్థానం కల్పించాలన్న ఆలోచన చేసిందేనన్నారు. ఇతర రాష్ట్రాలలో ఇలాంటి ప్రక్రియ న్యాయస్థానాల ముందు నిలవకపోవడంతో అలాంటి తప్పిదం జరగకుండా సర్వే పకడ్బందీగా ఉండేలా చర్యలు తీసుకున్నారని, అందుకు బీసీ సామాజిక వర్గాలకు న్యాయం జరగాలని ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉందని అన్నారు. దేశవ్యాప్తంగా గత 75 సంవత్సరాలలో ఎన్నో వినతులు వచ్చిన బలహీనవర్గాలు, ఇతర కులాలు, ఉపకులాలకు, సంబంధించిన వివరాలు సేకరించబడలేదని అందుకు కేంద్ర ప్రభుత్వం ముందుకు రాలేదని ఆవేదన వ్యక్తం

చేశారు. సుప్రీం కోర్టు తీర్పు అనంతరం వర్గీకరణ అమలు చేసిన మొట్టమొదటి రాష్ట్రంగా తెలంగాణ రాష్ట్రం అన్నారు. రాష్ట్రంలో ఎస్సీలను మూడు గ్రూపులుగా విభజిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని షెడ్యూలు కులాలలో సంఖ్యాపరంగా అధికంగా ఉన్న మాదిగ ఉపకులాలు తొమ్మిది శాతం రిజర్వేషన్లు ఖరారు చేసిందని మాల ఉపకులాలను ఐదు శాతంగా అత్యంత వెనుకబడిన బుడగ జంగాలు తదితర కులాలకు ఒక శాతం రిజర్వేషన్ కేటాయించిందని ఈ నేపథ్యంలో రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో వెనుకబడిన తరగతులతో పాటు ఇతర మైనార్టీ వర్గాలకు మేలు జరిగే అవకాశం ఉందని దీనితో విద్య, ఉద్యోగం, రాజకీయం, అని తేడా లేకుండా అన్ని రంగాలలో అమలు చేస్తున్న రిజర్వేషన్లను స్వాగతిస్తున్నామని ఈ ఆనందాన్ని మా బీసీ సామాజిక వర్గంతో పంచుకునేందుకు ఆనందపడుతున్నానని శ్రీకాంత్ పేర్కొన్నారు.

పేద ప్రజలకు మేలు చేసేలా కేంద్ర బడ్జెట్

అత్తాపూర్ ఫిబ్రవరి5,ప్రభాతవార్త :

దేశంలో ఉన్న పేద మధ్యతరగతి ప్రజలకు మేలు చేసే విధంగా కేంద్ర బడ్జెట్ ఉందని పలువురు బిజెపి నాయకులు పేర్కొన్నారు.బుధవారం ప్రధాని నరేంద్ర మోడీ కి ధన్యవాదాలు తెలుపుతూ అత్తాపూర్ డివిజన్ హైదర్గూడా బస్ స్టాప్ లో డివిజన్ అధ్యక్షులు సులిగే వెంకటేష్ ఆధ్వర్యంలో నరేంద్రమోడీ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు.ఈ సందర్భంగా బిజెపి నేతలు మాట్లాడుతూ...దేశ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా పేదల అభ్యున్నతే లక్ష్యంగా బిజెపి ప్రభుత్వం బడ్జెట్ ప్రవేశపెట్టిందని దేశ ప్రజలు నరేంద్రమోడీకి ఎల్లప్పుడూ రుణపడి ఉంటారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల పార్లమెంట్ కన్వీనర్ మల్లారెడ్డి, జిల్లా కార్యదర్శి కొమరయ్య ,అసెంబ్లీ కన్వీనర్ మల్లేష్ యాదవ్, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ కాడం సుధాకర్ ,అధికార ప్రతినిధి రాచూరి రాజశేఖర్ ,కిరణ్ ,విజయ్, ప్రణవ, భక్త సమాజం అధ్యక్షులు ఎం నరసింహ ,పి అశోక్ ,జయానంద్ రెడ్డి ,అనురాధ ,జగన్ ,గౌరెష్, మని కంట ,ఉమ ,శశికాంత్ శర్మ ముఖేష్ ,బాలకృష్ణ ,విమల్ శర్మ ,సిక్ ప్రముఖ్ ,గురుప్రీత్ సింగ్ ,శేఖర్ ,రాము ,సతీష్ ,వెంకటేష్ ,భరత్ ,శివ ,తదితరులు, పాల్గొన్నారు

బిసి కులగణన వివరాలు ప్రభుత్వ వెబ్‌సైట్‌లో పొందుపరచాలి

గౌడ ఐక్య సాధన సమితి రాష్ట్ర కమిటీ

హైదరాబాద్, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త:

బీసీ కులగణన వివరాలు గ్రామస్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు ప్రభుత్వ వెబ్‌సైట్‌లో పొందుపరిచి ప్రభుత్వ చిత్తశుద్ధి ప్రకటించుకోవాలని గౌడ ఐక్య సాధన సమితి రాష్ట్ర కమిటీ డిమాండ్ చేసింది. బుధవారం గౌడ ఐక్య సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు అంబాల నారాయణగౌడ్ ఒక ప్రకటన విడుదల చేస్తూ కులగణన వివరాలు, రాష్ట్రంలో బీసీ కులాల జనాభా ఎంతో వివరణ పట్టిక విడుదల చేసి, కులగణనపై వస్తున్న ఆరోపణలు, విమర్శలను అధిగమించాలని సూచించారు. బీసీ కులాల జనాభా, ఏకులం జనాభా రాష్ట్రంలో ఎంత, గ్రామంలో ఎంత అనే వివరాలను ప్రభుత్వ వెబ్‌సైట్‌లో వెంటనే పొందుపరిస్తే ప్రభుత్వంపై వస్తున్న ఆరోపణలు విరుగడవుతాయని, సామాజిక శాంతి నెలకొంటుందని హితవు పలికారు. సూక్ష్మస్థాయిలో కులగణన వివరాల పట్టిక రావటం వల్ల బీసీల సామాజిక, ఆర్థిక, విద్య, ఉద్యోగ, రాజకీయ అంశాలపైన సమగ్రమైన ముందడుగు పడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. స్థానిక ఎన్నికలలో బీసీలకు 42శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని కోరారు.

ధర్మకర్తలు ఆలయ అభివృద్ధికి పాటుపడాలి : సంతోష్



తుకారాంగేట్ శ్రీ పహాడి హన్‌మాన్ దేవాలయం నూతన ధర్మకర్తలను సన్మానిస్తున్న ఆదం సంతోష్ తదితరులు

అడ్డగుట్ట,ఫిబ్రవరి 5 ప్రభాతవార్త: తుకారాంగేట్ శ్రీపహాడి హన్‌మాన్ దేవాలయం నూతన ధర్మకర్తలు ఆలయ అభివృద్ధికి పాటుపడాలని సికింద్రాబాద్ కంస్టెటెడ్ ఎమ్మెల్యే, అసెంబ్లీ ఇన్‌ఛార్జి ఆదం సంతోష్ తెలిపారు. పహాడి హన్‌మాన్ దేవాలయం చైర్మన్ మేకల లక్ష్మణ్ ప్రసాద్ (లల్లూ), ధర్మకర్తలు మూర్తి, విష్ణుప్రసాద్, విఠల్, విజయ లక్ష్మి, సంతోష్‌లు బుధవారం ఆదం సంతోష్‌ను మర్యాదపూర్వకంగా కలిసిసి అభినందనలు తెలిపారు.

సిఎం రేవంత్ రెడ్డికి శుభలేఖ అందజేత



సిఎం రేవంత్ రెడ్డికి ఆహ్వాన పత్రికను అందజేస్తున్న కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్, జంపనప్రతాప్ తదితరులు

కంటోన్మెంట్,ఫిబ్రవరి 5 ప్రభాతవార్త: రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని బుధవారం కంటోన్మెంట్ ఎమ్మెల్యే ఎన్.శ్రీగణేష్, మాజీ ఉపాధ్యక్షుడు జంపనప్రతాప్‌లు బుధవారం మర్యాదపూర్వకంగా కలిసి ఈ నెల 7వ తేదీన సాయంత్రి ఇంపిరియల్ గార్డెన్‌లో తన సోదరుడు జంపన రవి కుమారుడి వివాహానికి హాజరు కావాలని సిఎం రేవంత్ రెడ్డికి శుభలేఖను అందజేశారు.

ప్రతి పేదవాడికి న్యాయం జరుగుతుంది

ఇందిరమ్మ ఇళ్ల అప్లికేషన్లను తీసుకుంటున్న జీహెచ్ఎంసీ మాజీ ఉపమేయర్, బాబా ఫసియుద్దీన్ సతీమణి హబీబా సుల్తానా.

యూసుఫ్‌గూడ ఫిబ్రవరి 5, ప్రభాతవార్త

ప్రతి పేదవాడికి కాంగ్రెస్ పాలనలో తగిన న్యాయం జరుగుతుందని గ్రేటర్ మాజీ ఉప మేయర్ సీమణి హబీబా సుల్తానా అన్నారు. బుధవారం బోరబండ వార్డు కార్యాలయంలో సంబంధిత అధికారులతో కలిసి ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించిన అప్లికేషన్లను తీసుకున్నారు.

విద్యా సంవత్సరంలో పిహెచ్‌డికి కౌన్సిలింగ్ ప్రారంభం

హైదరాబాద్, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త:

దేశంలోనే అత్యంత ప్రతిష్టాత్మకమైన ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయంలో విద్యను అభ్యసించే అవకాశం రావడం అదృష్టమని రిజిస్ట్రార్ డాక్టర్ జి .ఈ .సి హెచ్ . విద్యాసాగర్ అభిప్రాయపడ్డారు. తాను కూడా బిఎస్సి , ఎం ఎస్సి సి ఈ విద్యాసంస్థలోనే చదివానన్నారు. 2024 25 విద్యా సంవత్సరానికి సంబంధించిన పీహెచ్ డి కౌన్సిలింగ్ ని ఆయన ఈరోజు రాజేంద్రనగర్ లోని వాటర్ టెక్నాలజీ సెంటర్ లోని డైమండ్ జూబ్లీ బ్లాక్ లో లాంచనంగా ప్రారంభించారు. నిబంధనలకి అనుగుణంగా పూర్తి పారదర్శకంగా కౌన్సిలింగ్ ప్రక్రియ నిర్వహిస్తామని రిజిస్ట్రార్ స్పష్టం చేశారు. కౌన్సిలింగ్ ప్రక్రియ పూర్తయిన తర్వాత ప్రణాళిక బద్ధంగా సెమిస్టర్లు పూర్తి చేస్తామని డీన్, పీజీ స్టడీస్ డాక్టర్ కె .బి ఈశ్వరి తెలిపారు. ప్రతిభ ఆధారంగా, నిబంధనల ప్రకారం కౌన్సిలింగ్ ప్రక్రియని నిర్వహిస్తామని కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ డాక్టర్ ఎం . మల్లారెడ్డి తెలిపారు. ఈ ప్రతిష్టాత్మక విద్యా సంస్థలో పి హెచ్ .డి ప్రవేశాలకి హాజరైన అభ్యర్థులందరికీ ఆయన స్వాగతం తెలిపారు. తొలుత అగ్రానమిలో సీట్లు పొందిన విజయశ్రీ కి రిజిస్ట్రార్ కేటాయింపు పత్రాన్ని అందజేశారు.

బిసిల పట్ల కొత్తరకం మోసానికి ఒడిగట్టిన సిఎం రేవంత్ రెడ్డి

-తెలంగాణ బిసి సంక్షేమ సంఘం అధ్యక్షులు ఎర్ర సత్యనారాయణ

హైదరాబాద్, ఫిబ్రవరి 5,ప్రభాతవార్త:

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం కుల గణన చేపట్టి తద్వారా స్థానిక సంస్థల ఎన్నికల్లో బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని నమ్మించి మోసం చేశారని తెలంగాణ బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎర్ర సత్యనారాయణ ఆరోపించారు. హైదరాబాద్, కోఠి, తురుప్‌బజార్, బిసిసిఈ భవన్‌లో తెలంగాణ బిసి కులాల ఐక్య వేదిక నిర్వహించిన కార్యక్రమానికి వేదిక అధ్యక్షులు పాండు యాదవ్ అధ్యక్షత వహించగా ఎర్ర సత్యనారాయణ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వేదిక సీనియర్ నాయకులూ అక్కల బాబు గౌడ్ రచించిన "విముక్తి" రాజకీయ కవిత సంపుటి పుస్తకాన్ని ఎర్ర సత్యనారాయణ ఆవిష్కరించారు. అనంతరం అయన మాట్లాడుతూ బిసిల జనాభాను మోసపూరితంగా 54 శతం నుండి 46 శతం తగ్గించి 6.5 శాతంవారిని 16 శాతానికి పెంచి అధికార దుర్వినియోగానికి పాల్పడ్డారన్నారు. గతంలో జరిగిన మోసాలకంటే బిసిల పట్ల కొత్తరకం మోసానికి రేవంత్ రెడ్డి ఒడిగట్టాడని పేర్కొన్నారు. ఓసి జనాభాను పెంచి ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ల ఉపయోగించుకొనే దుర్మార్గ ప్రయత్నమే ఈ అసెంబ్లీ తీర్మానం అని తెలిపారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఎర్ర సత్యనారాయణ, విజిఆర్ నారగోని, శ్రీనివాస్‌యాదవ్ తదితరులు

అలాగే గత కెసిఆర్ ప్రభుత్వంలో 51 బిసిలు ఉన్నారనే గణాంకాలు తమ సర్వేలో వచ్చాయని చెప్పినా ఆ సర్వేలను అధికారికంగా ఎందుకు ముందుంచలేదని ప్రశ్నించారు. బిసిలకు జరగుతున్న అన్యాయాలలు, పార్టీల మోసాలపై ఈ నెల 22 వ విస్తృత స్థాయి సమావేశం నిర్వహిస్తున్నామని, వచ్చే నెల 9 న వేదిక సీనియర్ నాయకులూ డా. నరహరి ఆధ్వర్యంలో జరిగే జుక్కల్ మహాసభకు అందరు హాజరు కావాలని ఎర్ర సత్యనారాయణ విజ్ఞప్తి చేసారు.ఈ సమావేశంలో నాయకులూ విజిఆర్ నారగోని, నాగుల శ్రీనివాస్ యాదవ్, సంధ్య, కాశీనాథ్, అరుణ్, చెన్నయ్య, ఆరెపల్లి నవీన్ పాల్గొన్నారు.

సంగీత గురువు రామాచారికి వంశీ -కె.వి.రమణ గ్లోబల్ మ్యూజిక్ అవార్డు

రవీంద్రభారతి, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త : ప్రముఖ గాయకుడు, సంగీత దర్శకుడు, నంది అవార్డుతోపాటు ఎన్నో ప్రతిష్టాత్మక అవార్డులను అందుకొని లిటిల్ మ్యూజిక్ అకాడమీ సంస్థను స్థాపించి వందలాదిమందిని చిన్ననాటి నుండే గొప్ప గాయకులుగా తీర్చిదిద్దిన ప్రఖ్యాత స్వరకర్త, గురువు కొమాండూరి రామాచారికి ప్రతిష్టాత్మక వంశీ-కె.వి.రమణ గ్లోబల్ మ్యూజిక్ అవార్డుతో సత్కరించనున్నట్లు వంశీ సంస్థల అధినేత కళాబ్రహ్మ శిరోమణి డా. వంశీ రామరాజు మీడియాకు తెలిపారు. ఈమేరకు వంశీ ఆర్ట్ థియేటర్స్, వంశీ కల్చరల్ అండ్ ఎడ్యుకేషనల్ ట్రస్ట్ సంయుక్త ఆధ్వర్యంలో 9వ తేదీ ఆదివారం సాయంత్రం 5 నుండి రవీంద్రభారతి ప్రధాన మందిరంలో తెలంగాణ ప్రభుత్వ పూర్వ సలహాదారు, విశ్రాంత ఐఎఎస్ అధికారి డా. కె.వి.రమణ 73వ జన్మదిన మహోత్సవాన్ని పురస్కరించుకొని వంశీ రామరాజు నిర్వహణలో కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కారగ్రహీత ఆచార్య ఎన్.గోపి సభాధ్యక్షతన జరిగే ఈ వేడుకలకు మహారాష్ట్ర, తమిళనాడు రాష్ట్రాల పూర్వ గవర్నరు కె.విద్యాసాగర్‌రావు ముఖ్యఅతిథిగా హాజరై విశిష్ట అతిథి కిమ్స్ వ్యవస్థాపకుడు, మాజీ ఎమ్మెల్యే బొల్లినేని కృష్ణయ్య, గౌరవ అతిథులు దైవజ్ఞశర్మ, రేలంగి నరసింహారావు తదితర ప్రముఖులతో కలిసి సంస్థ తరఫున డా. కె.రామాచారిని ఘనంగా సత్కరించి వంశీ-కె.వి.రమణ గ్లోబల్ మ్యూజిక్ అవార్డును ప్రదానం చేస్తారని వివరించారు. సభకుముందు కె.రామాచారి శిష్యబృందంచే సంగీత విభావరి, పలే శాస్త్రీయ నృత్యప్రదర్శనలుంటాయని, అధికసంఖ్యలో సంగీతప్రియులు, ఔత్సాహిక ప్రేక్షకులు విచ్చేసి కార్యక్రమాన్ని ఆస్వాదించి విజయవంతం చేయాలని వంశీరామరాజు కోరారు.

సిఎం రేవంత్‌రెడ్డికి మాదిగ సంఘాల ఫ్రంట్ కృతజ్ఞతలు

అభివాదం తెలుపుతున్న కనకరాజు, రాజుమాదిగ, సంగీతం రాజలింగం తదితరులు

సిఎంఆర్ఎఫ్ సద్వినియోగం చేసుకోవాలి : ఎమ్మెల్యే తలసాని

మెరుగైన వైద్యానికి ఎల్ఓసీ పత్రాలను అందజేస్తున్న ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ తదితరులు

కంటోన్మెంట్,ఫిబ్రవరి 5 ప్రభాతవార్త: అనారోగ్యంతో బాధపడుతున్న వారు ధైర్యంగా ఉండాలని,మెరుగైన వైద్యంతో తిరిగి సాదారణ జీవితం గడపవచ్చని మాజీ మంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. సనత్ నగర్, అమీర్‌పేట్ ప్రాంతాలకు చెందిన ముగ్గురికి మెరుగైన వైద్యం కోసం సిఎంఆర్. ఎఫ్.ద్వారా మంజూరైన ఎల్ఓసీ పత్రాలను బుధవారం మారేడ్ పల్లిలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో వారికి అందజేశారు. ఈ కార్యక్రమంలో కార్పోరేటర్ కొలను లక్ష్మి, బిఆర్ఎస్ అధ్యక్షులు బాల్‌రెడ్డి, సంతోష్, మణికుమార్, నరసింహ్మ, చౌహాన్, బల్‌రామ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి : శ్రీనివాస్ రెడ్డి

స్థానికులతో మాట్లాడుతున్న కొలన్ శ్రీనివాస్ రెడ్డి

నిజాంపేట్, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త

ప్రజా సమస్యల పరిష్కారానికి ఎల్లవేళలా కృషి చేస్తానని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి అన్నారు. బుధవారం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి నిజాంపేట్ రాజీవ్ గృహకల్పను సందర్శించి ప్రజల సమస్యలను తెలుసుకొని తగు పరిష్కారాన్ని చూపుతామని తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారమే ప్రధాన ధ్యేయంగా నిరంతరం కృషి చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేను అభినందించిన డిప్యూటీ మేయర్



ఎమ్మెల్యేను సన్మానించిన బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు

నిజాంపేట్, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త

శాసనసభలో బిఆర్ఎస్ పార్టీ విప్‌గా నియమితులైన కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్‌ని నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్ బుధవారం కొంపల్లి క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ రజిత రవికాంత్, దుండిగల్ మున్సిపాలిటీ భౌరంపేట్ మాజీ కౌన్సిలర్ నాచారం సునీత మురళీ యాదవ్, సర్సా రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, నాయకులు, తదితరులు

వరద నీరు నిల్వ ఉండే ప్రాంతాలను పరిశీలించిన కమిషనర్

సిబ్బందికి సూచనలు చేస్తున్న కమిషనర్ వెంకటేశ్వర్ నాయక్

దుండిగల్, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త: వర్షాకాలంలో రోడ్లపై వరద నీరు నిల్వకుండా ముందస్తూ చర్యలు చేపట్టనున్నట్లు దుండిగల్ పురపాలిక కమీషనర్ వెంకటేశ్వర్‌నాయక్ పేర్కొన్నారు. బుధవారం పురపాలిక పరిధిలో బహదూర్‌పల్లి వైన్స్, టెక్‌మహీంద్రా, గండి మైసమ్మ చౌరస్తా, సారేగూడేం బస్‌స్టాప్, గాగిల్లాపూర్ చైతన్య కాలనీతో పాటు భౌరంపేట, మల్లంపేట, దుండిగల్‌లోని పలు ప్రాంతాలను ఏఈ సురేందర్‌నాయక్‌తో కలిసి సందర్శించారు. ఈసందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా వరద నీరు సాఫీగా వెళ్ళే విధంగా తగిన ప్రణాళికలు రూపొందించి పనులు చేపట్టాలని ఏఈకి సూచించారు. వర్షాకాలం ఆరంభానికి ముందే సమస్యను పరిష్కారిస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఇంజినీరింగ్ విభాగం సిబ్బంది పాల్గొన్నారు.

అక్రమ నిర్మాణాల కూల్చివేత

దుండిగల్, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త: ప్రభుత్వ స్థలంలో అక్రమంగా వెలసిన పలు నిర్మాణాలను బుధవారం రెవిన్యూ యంత్రాంగం తొలగించారు. గండిమైసమ్మదుండిగల్ మండలం, గాగిల్లాపూర్ సర్వేనంబర్ 214లో అక్రమంగా నిర్మాణాలు చోటు చేసుకుంటున్నట్లు రెవిన్యూ అధికారులకు ఫిర్యాదులు అందాయి. తహసీల్దార్ సయ్యద్‌మతీన్ ఆదేశాల మేరకు గిర్దావర్ రవి సదరు ప్రభుత్వ స్థలాన్ని సందర్శించి అక్రమంగా నిర్మాణాలు వెలసినట్లు గుర్తించి జేసిబి సహాయంతో తొలగించారు. ఈసందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ నిబంధనలకు అతిక్రమించి ప్రభుత్వ స్థలాలు ఆక్రమణలకు పాల్పడితే సహించబోమన్నారు. అక్రమంగా నిర్మాణాలు చేపడితే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.

కంటోన్మెంట్ అభివృద్ధే తమ లక్ష్యం : రామక్రిష్ణ

3వ వార్డు మడ్‌పోర్ట్‌లో డ్రైనేజీ పనులను ప్రారంభిస్తున్న బోర్డు మెంబర్ రామక్రిష్ణ తదితరులు

అడ్డగుట్ట,ఫిబ్రవరి 5 ప్రభాతవార్త: కంటోన్మెంట్ బోర్డు పరిధిలోని వివిధ ప్రాంతాల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నామని నామినేటెడ్ మెంబర్ జె.రామక్రిష్ణ తెలిపారు. బుధవారం 3వ వార్డు మడ్‌పోర్ట్‌లోని లక్షలాది రూపాయల వ్యయంతో చేపట్టనున్న భూగర్భ డ్రైనేజీ నిర్మాణం పనులను బిజెపిఅధికార ప్రతినిధి బి.ఎన్.శ్రీనివాస్‌తో కలిసి పనులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు అరుణ్, భాగ్యలక్ష్మి, వినోద్, కొమ్ముల మధు, రవి,రేఖ తదితరులు పాల్గొన్నారు.

మరమ్మతుల కారణంగా విద్యుత్ సరఫరా నిలిపివేత...

బేగంబజార్,ఫిబ్రవరి 5 ప్రభాతవార్త: కిషన్‌నగర్,ఆసిఫ్‌నగర్ 11కె వి విద్యుత్ ఫీడర్ మరమ్మత్తుల కారణంగా మధ్యాహ్నం 3గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేసే ప్రాంతాలు హుడాకాలనీ,జిర్రారోడ్డు,గంజేషా దర్గా,దౌప్రతి గార్డెన్, ప్రెండ్స్ కేఫ్,మాన్‌గార్ బస్తీ తదితర ప్రాంతాలల్లో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు బేగంబజార్ సిబిడి ఎడిఇ అధికారి వెంకటేశ్వర్లు తెలిపారు.

కంటోన్మెంట్‌ను జిహెచ్ఎంసిలో విలీనం చేస్తేనే అభివృద్ధి : ఎమ్మెల్యే శ్రీగణేష్

కంటోన్మెంట్,ఫిబ్రవరి 5 ప్రభాతవార్త: కేంద్ర ప్రభుత్వ ఆధీనంలో ఉన్న కంటోన్మెంట్ బోర్డు పరిధిలోని ప్రాంతాలను జిహెచ్ఎంసీలో విలీనం చేస్తేనే సమస్యలు పరిష్కారం కావడంతో పాటు కనీ,వినీ ఎరుగని రీతిలో అభివృద్ధి జరుగుతుందని కంటోన్మెంట్ నియోజకవర్గం ఎమ్మెల్యే ఎన్.శ్రీగణేష్ తెలిపారు. బుధవారం 1వ వార్డులోని బాపూజీ నగర్,లక్ష్మి నర్సింహ్మ నగర్ ప్రాంతాల్లో విస్తృతంగా పర్యటించి ప్రజా సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఆయా ప్రాంతాల్లో నెలకొన్న డ్రైనేజీ, రోడ్లు, విద్యుత్, తాగునీటి వంటి సమస్యలను ఆయన దృష్టికి తెచ్చారు. ఈ సందర్భంగా శ్రీగణేష్ మాట్లాడుతూ కంటోన్మెంట్ బోర్డు ప్రాంతాలు కేంద్ర ప్రభుత్వ ఆధీనంలో ఉండడం వల్ల రాష్ట్ర ప్రభుత్వ చొరవ లేకపోతుందన్నారు. నిధుల కెటాయింపులో ల్లో సమస్యలు తలెత్తుతున్నాయన్నారు. బిజెపి ప్రభుత్వం కంటోన్మెంట్ బోర్డు ప్రాంతాలను కబంద హస్తల్లో పెట్టుకొని కనీస సౌకర్యాలు కూడా ఏర్పాటు చేయలేక పోతుందని బోర్డు అధికారులపై అగ్రహం

1వ వార్డు బాపూజీ నగర్‌లో ప్రజా సమస్యలు తెలుసుకుంటున్న కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్,జంపనప్రతాప్ తదితరులు

వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపనప్రతాప్, కాంగ్రెస్ నాయకులు బల్వంత్ రెడ్డి, అజయ్, బోయిన్‌పల్లి మార్కెట్ డైరెక్టర్ శరత్,లీడర్ బాబు తదితరులు పాల్గొన్నారు.

సిఐటియు ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు

నిజాంపేట్, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త

కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక కర్షక ప్రజా వ్యతిరేక విధానాలను వ్యతిరేకిస్తూ కేంద్ర కార్మిక సంఘాలు ఇచ్చిన పిలుపులో భాగంగా బాచుపల్లి మండలం ప్రగతి నగర్, బాచుపల్లి మండల ఆఫీసు వద్ద సిఐటియు ఆధ్వర్యంలో బుధవారం నిరసన కార్యక్రమాలు జరిగాయి. ఈ సందర్భంగా సిఐటియు మేడ్చల్ జిల్లా నాయకులు ఎం చంద్రశేఖర్ మాట్లాడుతూ సంపద సృష్టికర్తలైన కార్మికులకు రైతులకు వ్యవసాయ కూలీలకు బడ్జెట్లో తగిన ప్రాధాన్యత ఇవ్వాలని, కార్మిక వర్గాన్ని బానిసలుగా మార్చే 4 లేబర్ కోడ్స్ రద్దు చేయాలన్నారు. రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర నిర్ణయించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కేంద్ర బడ్జెట్లో పెట్టుబడిదారులు, కార్పొరేట్స్ దేశ సంపదని, ప్రకృతి వనరులను లూటీ చేసే విధంగా కేంద్ర బడ్జెట్ ప్రవేశపెట్టారని ఎద్దేవా చేశారు. సామాన్య ప్రజానీకం యొక్క జీవన పరిస్థితులు మెరుగుపడే విధంగా ఎటువంటి చర్యలు తీసుకోలేదని మధ్యతరగతి ప్రజానీకానికి ఏదో ఒరగ బెడతామన్నట్లు భ్రమలు కల్పించి ఓటు బ్యాంకుగా మార్చుకునే ప్రయత్నం చేశారన్నారు. విద్య వైద్య రంగాల అభివృద్ధికి కేటాయింపులు తగ్గించి కార్పోరేట్స్ దోచుకునే దానికి అవకాశాలు కల్పించారన్నారు. దేశ సంపదలో 60 శాతంగా ఉన్న

నిరసన కార్యక్రమంలో పాల్గొన్న సిఐటియు సభ్యులు

వ్యవసాయ రంగం యొక్క సంపదను కార్పొరేట్స్‌కి దారదత్తం చేసే దానికోసం రైతాంగాన్ని, వ్యవసాయ రంగాన్ని నాశనం చేసే చర్యలు చేపట్టిందన్నారు. రాబోయే రోజుల్లో కేంద్ర ప్రభుత్వ కార్మిక కర్షక ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ప్రజలలో అవగాహన నీ చైతన్య నీ పెంపొందించి ప్రజా ఉద్యమాలు నిర్మించడంలో కార్మిక కర్షక వ్యవసాయ కూలీ సంఘాలు పనిచేస్తాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు జమీల్, వెంకటేష్, భాస్కర్, రమేష్, యాదయ్య, రాములు, సువర్ణ, లక్ష్మీ ఐఎన్‌టియుసి నాయకులు వి కోటేశ్వరరావు పాల్గొన్నారు.

అల్వాల్ రైతు బజార్ వ్యాపారులకు ప్రత్యామ్నాయం చూపేందుకు ప్రయత్నిస్తా

కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్‌కు వినతిపత్రం అందజేస్తున్న అల్వాల్ రైతు బజార్ వ్యాపారులు

అడ్డగుట్ట,ఫిబ్రవరి 5 ప్రభాతవార్త: ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణంలో అల్వాల్ రైతు బజార్ స్థలాలు కూడా పోతున్నాయని,తాము నష్టపోకుండా ప్రత్యామ్నాయంగా మారో చోట మార్కెట్ కాంప్లెక్స్‌నిర్మించి ఇవ్వాలని బుధవారం కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు.

కేంద్ర బడ్జెట్ సామాన్యుడికి ఉపయోగపడేలా ఉంది : సౌందర్య

ప్రధాని మోదీకి పాలాభిషేకం చేస్తున్న అడ్డగుట్ట బిజెపి నేతలు గాజుల సౌందర్య తదితరులు

అడ్డగుట్ట,ఫిబ్రవరి 5 ప్రభాతవార్త: ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ పార్లమెంట్‌లో ప్రవేశపెట్టిన బడ్జెట్ సామాన్య ప్రజలకు ఉపయోగపడేలా ఉందని అడ్డగుట్ట డివిజన్ బిజెపి అధ్యక్షురాలు సౌందర్య తెలిపారు. 2025-26కు కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్‌పై సంతోషం వ్యక్తం చేస్తూ బుధవారం అడ్డగుట్టలో బిజెపి నాయకులు ప్రధాని మోదీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు క్రిష్ణ, హంసరాజు, విరేశం, శివలింగం, రాజారామ్, దుర్గాప్ర సాద్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పాలనలో కూల్చివేతలు,అణిచివేతలు

గోషామహల్,ఫిబ్రవరి 5ప్రభాతవార్త: కాంగ్రెస్ పరిపాలనలో కూల్చివేతలు,అణిచివేతలు,అక్రమణ అరెస్టులు,జైళ్లపాలు నిర్బంధం నియంతృత్వం పేదలు,మధ్యతరగతి ప్రజలు అనేక ఇబ్బందుల పాలవుతున్నట్లు గోషామహల్ నియోజకవర్గం బిఆర్ఎస్ నాయకులు,ఉద్యమనేత ఆర్వీమహేందర్ కుమార్ ఆరోపించారు.ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ఇష్టానుసారంగా వ్యవహరిస్తుందన్నారు.ఇది ప్రజా పాలన,ప్రతీకార పాలన కొనసాగిస్తుందన్నారు.ఇందిరమ్మ రాజ్యామని,అధికారంలోకి వచ్చి ఎమర్జెన్సీ పాలన కొనసాగిస్తున్నట్లు దుయ్యబట్టారు.జనగణ పేరిట బిసి కులాలలను దెబ్బతీసినట్లు చెప్పారు.బిసి సంఘాలు, నాయకులు కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అప్రజాస్వామిక పాలనను వ్యతిరేకించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.కలిసికట్టుగా బిసి కుల సంఘాలు ఐక్యమత్యంగా ప్రభుత్వం పనితీరు ఎండ కట్టాలన్నారు.

సకాలంలో కమర్షియల్ ప్రాపర్టీస్ టాక్స్ చెల్లించాలి - మున్సిపల్ కమిషనర్ క్రిష్ణారెడ్డి

తనిఖీ చేస్తున్న మున్సిపల్ కమిషనర్ ఎన్. క్రిష్ణారెడ్డి

కొంపల్లి, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త

కొంపల్లి మున్సిపల్ కమిషనర్ ఎన్. క్రిష్ణారెడ్డి బుధవారం వార్డు నెం.7 శ్రీనివాస్ కాలనీలో ఉన్న కమర్షియల్ ప్రాపర్టీస్ టాక్స్ చెల్లింపు చేసారా లేదా అని తనిఖీ చేశారు. చెల్లింపు చేయని వారిని సకాలములో చెల్లింపు చేయాలని అవగాహన కల్పించారు. ట్రేడ్ లైసెన్స్ లేనివాటికి ట్రేడ్ లైసెన్స్ తీసుకోవాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ ఎస్ వెంకటేశం, వార్డ్ ఆఫీసర్, బిల్ కలెక్టర్, శానీటరీ ఇన్స్పెక్టర్ తదితరులు పాల్గొన్నారు.

క్యాన్సర్ వ్యతిరేక పోరాటంలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలి

వైద్యులను సత్కరిస్తున్న వివేకానంద ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.ప్రభు

చిక్కడపల్లి, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త:

ప్రపంచ క్యాన్సర్ దినోత్సవాన్ని పురస్కరించుకుని విద్యానగర్‌లోని వివేకానంద ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో క్యాన్సర్ అవగాహన సదస్సు ప్రిన్సిపాల్ డాక్టర్ కె.ప్రభు అధ్యక్షతన జరిగింది. హెల్త్‌క్లబ్ కోఆర్డినేటర్ కె నీరజ (జువాలజీ లెక్చరర్), ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ అధికారి డా. ఓ. పద్మజ (బోటనీ అసోసియేట్ ప్రొఫెసర్) నిర్వహణలో జరిగిన కార్యక్రమంలో అర్థశాస్త్ర అధ్యాపకులు డా అనసూర్య, వృక్షశాస అధ్యాపకురాలు డా. శిభారాణి పాల్గొన్నారు. ఈ సదస్సుకు గాంధీ హాస్పిటల్ నుండి వైద్యులు డా. బ్రాహ్మణి, డా స్వర్జిత్ ముఖ్య అతిథిగా హాజరై క్యాన్సర్ అవగాహణ నివారణ, లక్షణాలు, చికిత్సా విధానాల గురించి విద్యార్థులకు వివరించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.ప్రభు మాట్లాడుతూ ఈ సంవత్సరం వరల్డ్ క్యాన్సర్ డే థీమ్ "యునైటెడ్ బై యూనిక్" గా నిర్ణయించిందని, ఇది ప్రతి వ్యక్తి, విద్యార్థి, రోగి తమ ప్రత్యేకతతో క్యాన్సర్ వ్యతిరేక పోరాటంలో భాగస్వాములవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత..

నిజాంపేట్, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త

11కేవీ కోకో కోలా, 11కేవీ అపర్ణ ఫీడర్‌లలో నేడు ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు కోకో కోలా పారిశ్రామిక ప్రాంతంలో విద్యుత్ సరఫరా ఉండదని బాచుపల్లి ఏఈ ఓ ప్రకటనలో తెలిపారు. ప్రశాంతి హిల్స్ సబ్ స్టేషన్‌లో 11కేవీ న్యూ శ్రీనివాస కాలనీలో నేడు ఉదయం 11గంటల నుండి 1 గంటల వరకు సర్వే నంబర్ 191, ఎన్‌టీఆర్ నగర్, శ్రీనివాస కాలనీ అలాగే నిజాంపేట్ సబ్‌స్టేషన్‌లో 11కేవీ నిజాంపేట్ ఫీడర్‌లో మధ్యాహ్నం 1 గంటల నుండి సాయంత్రం 3గంటల వరకు బాలాజీ వెస్ట్ కౌంటీ, శ్రీనివాస హౌసింగ్ సొసైటీ, బాలాజీ కాలనీ, ఇందిరమ్మ కాలనీ ఫేజ్ 3 ప్రాంతాలలో విద్యుత్ సరఫరా ఉండని నిజాంపేట్ ఏఈ ఓ ప్రకటనలో తెలిపారు.

మౌలిక సదుపాయాల కల్పనకు కృషి : హన్మంత్‌రెడ్డి

హన్మంత్‌రెడ్డిని సన్మానిస్తున్న సభ్యులు

కొంపల్లి, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త

ప్రజా అవసరాలకు అనుగుణంగా మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తున్నట్లు హన్మంత్‌రెడ్డి అన్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కొంపల్లి మున్సిపాలిటీ 1 వార్డ్ ఎల్‌జి విస్టాస్ లేఔట్, ప్రిథ్వి, అద్విక్ అపార్ట్మెంట్స్ కాలనీలో మౌలిక సదుపాలయాలు సరిగా లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్టు గత రెండు రోజుల క్రితం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డిని కలిసి విన్నవించారు. బుధవారం హన్మంత్ రెడ్డి కాలనీకి వెళ్లి రోడు పరిశీలించి సదరు కమీషనర్ తో మాట్లాడి వీలైనంత త్వరలో సీసీ రోడ్, డ్రైనేజీ స్పెషల్ ఫండ్స్ ద్వారా వేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కొంపల్లి మున్సిపాలిటీ అధ్యక్షులు బైరి ప్రశాంత్ గౌడ్, మాజీ సర్పంచ్ జెమ్మి దేవేందర్, ఉపసర్పంచ్ గోపాల్ రెడ్డి, కౌన్సిలర్ శివ కుమార్ గౌడ్, ఆదిరెడ్డి మోహన్ రెడ్డి, జయభేరి గోపాల్ రెడ్డి, పూర్ణచందర్ రావు, ఉపేందర్ రెడ్డి, అంజి ముదిరాజ్, అశోక్ రెడ్డి, కాలనీ వాసులు శ్రీనివాస్ రెడ్డి, భాగ్య రెడ్డి, నరేందర్ రెడ్డి, పవన్ పాల్గొన్నారు.

సామాజిక న్యాయం, మతోన్మాదానికి వ్యతిరేకంగా ఐక్యంగా ఉద్యమించాలి

-సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ

చిక్కడపల్లి, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త: అసమానతలకు వ్యతిరేకంగా ఆత్మగౌరవం, సామాజిక న్యాయ సాధన కోసం, శ్రామికుల మధ్య విద్వేషాలను రెచ్చగొడుతున్న మతోన్మాదానికి వ్యతిరేకంగా లాల్,నీల్ శక్తులు ఐక్యంగా ఉద్యమించాలని సిపియం పార్టీ రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ పిలుపు నిచ్చారు. దళిత బహుజన ఫ్రంట్ (డిబిఎఫ్) ఆధ్వర్యంలో బుధవారం బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రం లో డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్ అధ్యక్షతన దళితుల సామాజిక,ఆర్థిక, రాజకీయ సాధికారిత పై రాష్ట్ర సదస్సు జరిగింది. ఈ సదస్సు కు ముఖ్య అధిది గా హజరైన జాన్ వెస్లీ మాట్లాడుతూ అణగారిన వర్గాల,శ్రామికుల దళితుల అనైక్యతలు రాకుండా విశాల ఐక్యత దృక్పథంతో సంఘటిత ఉద్యమం చెపట్టాలన్నారు. భూమి,వనరులు,బడ్జెట్ లను సాధించుకొవాలన్నారు. దేశ బడ్జెట్ లో దళితులకు అయిదు శాతం నిధులు కేటాయించ లేదన్నారు. అంబేద్కర్, రాజ్యాంగం మూలంగా నే ప్రధాని కాగలిగానని చెపుతున్న మోడి అంబేద్కర్ ను,రాజ్యాంగాన్ని అవమానపరుస్తున్న నోరు మెదపడం లేదన్నారు. అణగారిన వర్గాల అంతిమ లక్ష్య సాధనకు మార్క్స్, పూలే, అంబేద్కర్ ఆశయ సాధన కొసం పాటుపడాలన్నారు.జాన్ వెస్లీ కి అత్మీయ సన్మానం సిపియం పార్టీ రాష్ట్ర కార్యదర్శి గా ఎన్నికైన జాన్ వెస్లి ని డిబిఎఫ్ అత్మీయ సన్మానం చెసింది.ఈ కార్యక్రమంలో డిబిఎఫ్ వ్యవస్థాపక అధ్యక్షుడు కొరివి వినయ్ కుమార్,సినియర్ దళిత నేత జెబి రాజు,జాతీయ అంబేద్కర్ సంస్థ నేత యం.నర్సింగ రావు,ప్రొపెసర్ తడ్క యాదగిరి, టిపియస్ కె ప్రతినిధి రాములు,తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం నేతలు వెంకట్రాములు,ప్రసాద్,పద్మ, కెవిపియస్ నేత స్కైలాబ్ బాబు,డిబిఎఫ్ నేతలు పి.శంకర్,డి.సంజీవ్ పులి కల్పన, మెట్ల శంకర్,చుంచు రాజేందర్, దాసరి ఎగొండ స్వామి, ఉమ,యాదమ్మ,హైకోర్టు న్యాయవాది దివాకర్,ఎస్ఎస్ ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు వెదాంత్ మోర్య,జాన్ మైఖెల్,గొల్ల పల్లి దయానంద్,రాములు తదితరులు పాల్గొన్నారు.

ప్రసంగిస్తున్న సిపియం పార్టీ రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ

కార్మిక సంఘాల నిరసనకు కూన శ్రీశైలంగౌడ్ మద్దతు

ర్యాలీలో పాల్గొన్న కూన శ్రీశైలంగౌడ్

జీడిమెట్ల, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త

ఐఎన్టీయూసీ రాష్ట్ర అధ్యక్షులు గుంజ శ్రీనివాస్ ఆధ్వర్యంలో బుధవారం వామపక్ష కార్మిక సంఘాల నిరసన ర్యాలీ నిర్వహించారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని షాపూర్నగర్ రైతు బజార్ నుండి ఉషోదయ టవర్స్ వరకు గుంజ శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఐఎన్టీయూసీ, ఏఐటీయూసీ, హెచ్ఎంఎస్, సీఐటీయూ, టీయూసీఐ, ఐఎఫ్ఎయూ నాయకులు నిర్వహించిన కేంద్ర ప్రభుత్వ బడ్జెట్‌పై వామపక్ష కార్మిక సంఘాల నిరసన ర్యాలీలో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలంగౌడ్ పాల్గొని మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మోడీ ప్రభుత్వ బడ్జెట్లో తెలంగాణ రాష్ట్రానికి చాలా అన్యాయం జరిగిందన్నారు. కార్మిక సంఘాలకు నాయకులకు అండగా ఉంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో గుంజ శ్రీనివాస్, గూడ ఐలయ్యగౌడ్, సీపీఎం లక్ష్మణ్, సీపీఐ ఉమమహేశ్వరరావు, క్రిష్ణగౌడ్, జంగిర్, ఆంజనేయులు, సతీష్ బాబు, నాగరాజు, జనార్ధన్, జ్యోతి, లలిత, అచ్చమ్మ పాల్గొన్నారు.

హరికథ తెలుగు సంస్కృతిలో ప్రముఖం

- పూర్వ ప్రధాన కార్యదర్శి ఎల్వీ.సుబ్రహ్మణ్యం

చిక్కడపల్లి, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త: హరి కథ తెలుగు సంస్కృతిలో ప్రముఖం అని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ పూర్వ ప్రధాన కార్యదర్శి ఎల్వీ.సుబ్రహ్మణ్యం అన్నారు. నల్లకుంటలోని శృంగేరి శంకరమఠంలో కిన్నెర ఆర్ట్ థియేటర్స్, కిన్నెర కల్చరల్ అండ్ ఎడ్యుకేషనల్ ట్రస్ట్ సంయుక్త ఆధ్వర్యంలో విశ్రాంత ఐఏఎస్ అధికారి ప్రభుత్వ పూర్వ సలహాదారు డాక్టర్ కె.వి.రమణాచారి జన్మదినోత్సవాలను పురస్కరించుకుని 'హరికథా మహోత్సవాల'లో భాగంగా యడవర్తి రమణయ్య(ప్రొద్దుటూరు) భాగవతార్‌చే 'భక్త మార్కండేయ' హరికథాగాన అద్భుతంగా సాగింది. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎల్వి.సుబ్రహ్మణ్యం పాల్గొని ప్రాచీన కళారూపమైన హరికథకు తిరిగి పూనరుజ్జీవింపచేయడం సంతోషంగా ఉందన్నారు. అంతరించి పోకుండా కిన్నెర ఆర్ట్స్, డాక్టర్ కె.వి.రమణాచారి సంపూర్ణ సహాయ సహకారాలతో హరికథ కళా ప్రక్రియ కు వేదిక కల్పిస్తున్నారని అభినందించారు. హరికథ ను పరిరక్షించుకుంటే తెలుగు సంస్కృతి నీ కొనసాగించటం అన్నారు. ఈ కార్యక్రమంలో చారిత్రక నవలాచక్రవర్తి ఆచార్య ముదిగొండ శివప్రసాద్ మాట్లాడుతూ ఉత్తములు ఎది ఆచరిస్తే అదే సమాజం అనుసరిస్తుంది అనీ గీతాచార్యుని వాక్యం అని చెప్పారు డాక్టర్ రమణ తన జన్మ దినం పురస్కరించుకుని సంప్రదాయ కళ లకు జానపద కళలకు ప్రోత్సహం ఇస్తున్నారు అని ఆయనను ఆదర్శం గా అందరూ గ్రహిస్తే సమాజం విలసితం అవుతుంది అని ప్రశంసించారు. వేదిక పై విశ్రాంత ఐఏఎస్ అధికారి డాక్టర్ కెవి. రమణాచారి, కిన్నెర సంస్థ స్థాపక కార్యదర్శి మద్దాళి రఘురామ్, సుబ్బారావు, వెంకటరావు తదితరులు పాల్గొన్నారు. హరికథాగా నానికి వయోలిన్‌పై ధూళిపాల శ్రీనివాసమూర్తి, మృదంగంఎపై రాయప్రోలు సుధాకర్ వాద్యసహకారాన్ని అందించారు.

భావోద్వేగాలు అక్షర రూపం కవిత్వం

చిక్కడపల్లి, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త: కాళ్ళు తడవ కుండా సముద్రాలు దాటే రవాణా సాధనాలు వున్నాయి కానీ కళ్ళు తడవకుండా జీవితాన్ని సాగించ"లే మని నేటి ని

ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించడానికి కృషి
- కార్పొరేటర్ బొక్క భాగ్యలక్ష్మీ

పార్కులో వాకింగ్ ట్రాక్ నిర్మాణం పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ బొక్క భాగ్యలక్ష్మీ

మలక్ పేట ,ఫిబ్రవరి 5, ప్రభాతవార్త : ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించడానికి కృషి చేస్తున్నామని ముసారాంబాగ్ డివిజన్ కార్పొరేటర్ బొక్క భాగ్యలక్ష్మి పేర్కొన్నారు. డివిజన్ లోని ఎస్బిఐ పార్కులో నూతనంగా నిర్మిస్తున్న వాకింగ్ ట్రాక్ పనులను ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అభివృద్ధి పనులలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని అధికారులకు ఆదేశించారు. వేగవంతంగా అభివృద్ధి పనులను పూర్తి చేయాలని కోరారు. ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి వారి సంక్షేమానికి కృషి చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఇ శరత్, సైట్ ఇంజనీర్ ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు.

ద్వారకా నగర్‌లో ఓపెన్ జిమ్ ప్రారంభం

ఓపెన్ జిమ్‌ను ప్రారంభిస్తున్న కార్పొరేటర్ సుజాత నాయక్.

వనస్థలిపురం ఫిబ్రవరి.5, ప్రభాతవార్త : హస్తినాపూర్ డివిజన్ ను హైదరాబాద్ నగరంలో ఆదర్శ డివిజన్ గా తీర్చిదిద్దడమే తన ఏకైక లక్ష్యమని హస్తినాపురం కార్పొరేటర్ బానోతు సుజాత నాయక్ తెలిపారు. డివిజన్ పరిధిలోని ద్వారకా నగర్ లో జిహెచ్ఎంసి నిధులు 10 లక్షల 50 వేల తో ఏర్పాటు చేసిన ఓపెన్ జిమ్ ను కాలనీ సంక్షేమ సంఘ సభ్యులు సంబంధిత అధికారులతో కలిసి బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో ప్రతి ఒక్కరు వ్యాయామం చేయాల్సిన పరిస్థితులు వచ్చాయని వాటికి ఓపెన్ జిమ్ లు ఎంతో ఉపయోగపడతాయన్నారు. చిన్న పిల్లలతో కలుపుకొని పెద్దవారి వరకు ఓపెన్ జిమ్ ఉపయోగించుకోవాలని ఆమె కోరారు. డివిజన్లో ఏ సమస్య ఉన్న తన దృష్టికి తేవాలన్నారు. పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా మౌలిక సదుపాయాల కల్పన కృషి చేస్తున్నట్లు తెలిపారు. నూతనంగా ఏర్పడుతున్న కాలనీలకు రోడ్లు డ్రైనేజీలు విద్యుత్తు వంటి సౌకర్యాలను కల్పించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి నరసింహారెడ్డి దామోదర్ రెడ్డి వెంకట్ రెడ్డి లక్ష్మారెడ్డి శేఖర్ గౌడ్ లక్ష్మయ్య సత్యనారాయణ గోపిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

చెత్తను రోడ్లపై వేయవద్దు : కార్పొరేటర్

పారిశుధ్య సిబ్బందికి రిక్షాలు అందజేస్తున్న కార్పొరేటర్ జంగం శ్వేత మధుకర్‌రెడ్డి

సైదాబాద్, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త: ఇంటితో పాటు ఇంటి పరిసరాలను కూడా పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఐఎస్ సదన్ డివిజన్ కార్పొరేటర్ జంగం శ్వేత మధుకర్‌రెడ్డి అన్నారు. డివిజన్ పరిధిలోని శానిటేషన్ సిబ్బందికి చెత్త సేకరణకు నూతన రిక్షాలను పంపిణీ చేసిన అనంతరం కార్పొరేటర్ జంగం శ్వేత మాట్లాడుతూ శానిటేషన్ సిబ్బందితో డివిజన్ వాసులందరు సహకరించాలని కోరారు. చెత్తను రోడ్లపై వేయకుండా చెత్తను సేకరించడానికి వచ్చే పారిశుధ్య కార్మికులకు అందజేయాలని సూచించారు. చెత్తను రోడ్లపై వేయడం వల్ల అపరిశుభ్ర వాతావరణం ఏర్పడి వ్యాధులు ప్రబలే అవకాశముందన్న విషయాన్ని ప్రతి ఒక్కరు గుర్తించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎస్ ఫక్రుద్దీన్, ఎస్ఎస్ అర్జున్ నాయక్, జవాన్ కృష్ణ, రాము, రాజ్ కుమార్, గోపాల్, సత్యనారాయణ, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర బడ్జెట్‌తో మధ్యతరగతి ప్రజకు గొప్ప ఊరట
- కార్పొరేటర్ కొత్తకాపు అరుణ రవీందర్‌రెడ్డి

స్వీట్లు పంపిణీ చేస్తున్న కార్పొరేటర్ కొత్తకాపు అరుణ రవీందర్‌రెడ్డి

సైదాబాద్, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త: ప్రధాని నరేంద్రమోడి నాయకత్వంలో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ ప్రవేశ పెట్టిన బడ్జెట్ ప్రజల ఆర్థిక అభివృద్ధికి తోడ్పడుతుందని సైదాబాద్ డివిజన్ కార్పొరేటర్ కొత్తకాపు అరుణ రవీందర్‌రెడ్డి అన్నారు. నూతన బడ్జెట్ ప్రవేశ పెట్టిన సందర్భంగా డివిజన్‌లో స్వీట్లు పంచిపెట్టారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ కొత్తకాపు అరుణ మాట్లాడుతూ ఆదాయ పరిమితిని 12 లక్షలకు పెంచడం అభినందనీయమని, దీని వల్ల మధ్య తరగతి ప్రజలకు గొప్ప ఊరట లభిస్తుందన్నారు. ప్రపంచంలోనే మన దేశం ఆర్థిక అభివృద్ధిలో మూడవ స్థానానికి చేరే రోజు త్వరలోనే వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొత్తకాపు రవీందర్‌రెడ్డి, లింగాల హరిగౌడ్, నాయకులు గజానంద్ గౌడ్, బండారి నవీన్, రమణ్ సింగ్, సూరజ్ తదితరులు పాల్గొన్నారు.

వ్యక్తి అదృశ్యం

కనిపించకుండా పోయిన శ్రీనివాస్

హయత్‌నగర్, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త: కుటుంబ సభ్యులతో గొడవపడి ఇంట్లో నుంచి వెళ్లిపోయిన వ్యక్తి కనిపించకుండా పోయిన సంఘటన హయత్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం వివరాలు... మునుగనూర్ టెలిఫోన్ కాలనీకి చెందిన మేడారం మదనాచారి కుమారుడు శ్రీనివాస్(29) వృత్తిరిత్యా కార్పెంటర్. ఈనెల 3న సాయంత్రం ఇంట్లో కుటుంబ సభ్యులతో గొడవపెట్టుకున్న అతను మరుసటిరోజు ఉదయం 9 గంటలకు ఇంట్లో నుంచి బయటకు వెళ్లాడు. సాయంత్రమయినా ఇంటికి తిరిగి రాలేదు. తండ్రిఫోన్ చేయగా శ్రీనివాస్ ఫోన్ స్విచ్ఛాఫ్ వచ్చింది. బందువులు, స్నేహితులను విచారించినా ఫలితం లేకపోవడంతో అతను హయత్‌నగర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు.

ఓపెన్ ల్యాండ్‌కు టాక్స్ మినహాయింపు ఇవ్వాలని వినతి

వనస్థలిపురం. ఫిబ్రవరి.5.ప్రభాతవార్త. జిహెచ్ఎంసి జోనల్ కమిషనర్ కార్యాలయంలో జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్ ని బి.యన్ రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని జివో 118 లో ఉన్న కాలనీ సంక్షేమ సంఘం ప్రతినిధులతో బి.యన్ రెడ్డి నగర్ డివిజన్ జిహెచ్ఎంసి కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి ఆధ్వర్యంలో ఓపెన్ ల్యాండ్ టాక్స్‌ను తొలగించి మినహాయింపు ఇవ్వాలని జోనల్ కమిషనర్ వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ బి.యన్.రెడ్డి డివిజన్ లో ఉన్న ఎస్ కే డి నగర్, బి.యన్.రెడ్డి నగర్ 1,2 3 , వైదేహి నగర్ కాలనీ, శ్రీరామ్ నగర్ కాలనీ, సిరిపురం కాలనీ 1, సిరిపురం కాలనీ 2, సాగర్ కాంప్లెక్స్ 1, సాగర్ కాంప్లెక్స్ 2, లో 118 జీవో ద్వారా డీడ్ ఆఫ్ కన్వీనియన్స్ పొందిన వారందరికీ ఓపెన్ ల్యాండ్ టాక్స్ తొలగించే ఓపెన్ ల్యాండ్ టాక్స్ మినహాయింపు పత్రాలను జోనల్ కమిషనర్ అందజేయడం జరిగిందని మరియు త్వరలోనే ఓపెన్ ల్యాండ్ టాక్స్ మినహాయింపు జరిగే విధంగా చర్యలు తీసుకోవాలి కోరారు.ఈ కార్యక్రమంలో వైదేహి నగర్ కాలనీ అధ్యక్షులు దామోదర్ రెడ్డి, సాగర్ హౌసింగ్ కాంప్లెక్స్ ఫేస్ 2 అధ్యక్షులు మహేందర్ రెడ్డి,శ్రీరిదీ నగర్ జనరల్ సెక్రెటరీ సుధాకర్ రెడ్డి, పోచమ్మ దేవాలయ చైర్మన్ ప్రదీప్ రెడ్డి, పెంటా రెడ్డి, శ్రీధర్ రావు, రామ్ రెడ్డి, నరసింహారెడ్డి,ధనరాజ్, వికాస్ మరియు తదితరులు పాల్గొన్నారు.

జోనల్ కమిషనర్‌కు వినతిపత్రం అందజేస్తున్న కార్పొరేటర్ లచ్చిరెడ్డి తదితరులు.

కుల గణన సర్వేలో బిసిలకు అన్యాయం : మాజీ డిప్యూటీ మేయర్ సుభాష్‌చందర్జీ

సైదాబాద్, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త: రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కుల గణన సర్వే పూర్తిగా తప్పుల తడకగా ఉందని నగర మాజీ డిప్యూటీ మేయర్, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు సుభాష్ చందర్జీ అన్నారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ సర్వేలో బిసిల జనాభా తక్కువ చేసి చూపారని, హిందూ బిసిలు, ముస్లిం బిసిలు ఎక్కడైనా ఉంటారా అని ప్రశ్నించారు. రాష్ట్రంలో 55 శాతం పైగా బిసిలు ఉన్నారని, అయితే ప్రభుత్వం మాత్రం దీనిపై తప్పుడు లెక్కలు చూపుతుందన్నారు. గతంలో 9 శాతం ఉన్న ఒసిలు ఒక్కసారిగా 15.5 శాతానికి ఎలా పెరిగారని ఆయన ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వ తప్పుడు లెక్కలతో 50 లక్షలకు పైగా ఉన్న బిసిలకు అన్యాయం జరిగే ప్రమాదముందన్నారు. ఎన్నికల సమయంలో బిసి డిక్లరేషన్‌ను చేసిన కాంగ్రెస్ పార్టీ తన ఎన్నికల వాగ్దానాన్ని నిలబెట్టుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. బిసిలకు 42 శాతం రిజర్వేషన్ చట్టబద్ధత తెచ్చిన తర్వాతే లోకల్ బాడి ఎన్నికలు జరపాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ముస్లిం బిసిల పేరిట బిసిలలో ఉన్న 127 కులాలకు అన్యాయం చేయడానికి కాంగ్రెస్ ప్రభుత్వం కుట్ర చేస్తుందని ఆయన ఆరోపించారు. జిహెచ్ఎంసి పరిధిలో 50 శాతం ఇండ్లలో కూడా సర్వే జరుగలేదని, అలాంటి సర్వేకు విశ్వనీయత ఎలా ఉంటుందని ఆయన ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం బిసిలకు అన్యాయం చేయాలని చూస్తే సహించేది లేదని ఆయన హెచ్చరించారు.

మీడియా సమావేశంలో మాట్లాడుతున్న మాజీ డిప్యూటీ మేయర్ సుభాష్‌చందర్జీ

కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ఉప్పల్ చౌరస్తాలో నిరసన

ఉప్పల్, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త : సంయుక్త కిసాన్ మోర్చ, కార్మిక సంఘాలు, వ్యవసాయ కార్మికులు ఆల్ ఇండియా కమిటిల పిలుపు మేరకు కేంద్ర ప్రభుత్వం కార్మిక రైతాంగ ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా బుధవారం ఉప్పల్ చౌరస్తాలో ఎఐటియుసి, సిఐటియు, టియుసిఐ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో సిఐటియు నాయకులు జె.వెంకన్న, ఊర్మిళ, అంజనేయులు, వెంకటేష్, రవి, పట్టాబిరామయ్య, నరసింహా, ఎఐటియుసి నాయకులు పరమేష్, జంగారెడ్డి, మధుసూధన్‌రెడ్డి, టియుసిఐ నాయకులు ఎం.డి.అప్జల్, మధు, సత్తయ్య, రామచంద్ర, నాగరాజు, గోపాల్ తదితరులు పాల్గొన్నారు. ఈసందర్భంగా జరిగిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ ఈనెల 10న ఇందిరాపార్కు వద్ద జరిగే ధర్నాకు జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు కార్మిక సంఘాల నేతలు పాల్గొన్నారు.

ఉప్పల్ చౌరస్తాలో రైతులకు కనీస మద్దతు ధర ఇవ్వాలని ధర్నా చేస్తున్న సిఐటియు నేతలు

బడంగ్‌పేట్‌లో సిఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం

సరూర్‌నగర్, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త: గత మూడు దశాబ్దాలుగా ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో జరిగిన ఎస్సీ వర్గీకరణ పోరాట ఫలితంగా సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు నేపథ్యంలో తెలంగాణ అసెంబ్లీలో ఎస్సీల ఎబిసిడి వర్గీకరణకు మద్దతు ప్రకటించి ఏకగ్రీవంగా ఆమోదించినందుకు హర్షం వ్యక్తం చేస్తూ బుధవారం మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లో సిఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. స్థానిక బడంగ్‌పేట్ పాత గ్రామ పంచాయతీ సర్కిల్‌లో మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ ఎస్సీ డిపార్ట్‌మెంట్ చైర్మన్ క్యారగారి శ్రీధర్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి హాజరైన మాజీ మేయర్, టిపిసిసి ప్రధాన కార్యదర్శి చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి రేవంత్‌రెడ్డి ప్లెక్సీ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ఎస్సీ సెల్ మాజీ ఉపాధ్యక్షుడు బాల్‌నింగని జంగయ్య, గడ్డిఅన్నారం మార్కెట్ కమిటీ డైరెక్టర్ బోయపల్లి గోవర్ధన్‌రెడ్డి, మాజీ కార్పొరేటర్లు బండారి మనోహర్, నాయకులు ఎర్ర జైహింద్‌కుమార్, రాళ్ళగూడెం శ్రీనివాస్‌రెడ్డి, పుట్టగళ్ళ జగన్, గట్టు బాలకృష్ణ, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు వల్లపు సుభాన్ యాదవ్, మహిళాధ్యక్షురాలు ఎర్రవాపు సమత, జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి సామ వరుణ్‌రెడ్డి, మహిళా నాయకురాలు అమృతానాయుడు, పార్టీ నాయకులు మాదరి శ్రీనివాస్, ఆదిల్ల జంగయ్య, నీరుడు శ్రీరాములు, బొమ్మని దయాకర్, ఇక్కె శ్రీనివాస్, పగుడాల ఉమేష్ తదితరులతో పాటు కాంగ్రెస్, యూత్ కాంగ్రెస్, ఎన్ఎస్‌యుఐ, ఇతర అనుబంధ సంస్థల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ ఎస్సీ డిపార్ట్‌మెంట్ అధ్యక్షుడు క్యారగారి శ్రీధర్ ఆధ్వర్యంలో సిఎం చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న మాజీ మేయర్ పారిజాత

లక్ష డప్పులు.. వెయ్యి గొంతుల కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి : గడ్డం వెంకటేశ్

సరూర్‌నగర్, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త: ఎస్సీ వర్గీకరణ సాధన సందర్భంగా మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి వ్యవస్థాపకుడు మంద కృష్ణ మాదిగ ఆధ్వర్యంలో ఈ నెల 7వ తేదీ శుక్రవారం నగరంలో జరిగే లక్ష డప్పులు.. వేయి గొంతుకల కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మహేశ్వరం నియోజకవర్గం బాలాపూర్‌కు చెందిన సీనియర్ దళిత నాయకులు, బాబూ జగ్జీవన్ రామ్ యువజన సంఘం నాయకులు పిలుపునిచ్చారు. బుధవారం ఆర్‌సిఐ రోడ్డులోని సాయినగర్ కాలనీలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సంఘం అధ్యక్షుడు అధ్యక్షుడు, సరూర్‌నగర్ మాజీ వైస్ ఎంపిపి గడ్డం వెంకటేశ్, ప్రధాన కార్యదర్శి తిమ్మని గిరీష్, బాలాపూర్ గ్రామ పంచాయతీ మాజీ వార్డు సభ్యుడు కొప్పుల రాజు, సలహాదారుడు నీరుడు శ్రీరాములు, యువజన విభాగం అధ్యక్షుడు జొన్నాడ నర్సింగ్‌రావులు మాట్లాడుతూ ప్రతిష్టాత్మకంగా జరిగే లక్ష్య డప్పులు.. వేయి గొంతుల కార్యక్రమానికి బాలాపూర్ మండలంలోని బడంగ్‌పేట్, మీర్‌పేట్ కార్పొరేషన్లు, జల్‌పల్లి మున్సిపాలిటీ నుండి మాదిగలు, ఉపకులాల వారు వేలాదిగా తరలిరావాలని కోరారు. వర్గీకరణకు సంఘీభావం తెలిపే కాంగ్రెస్, బిఆర్ఎస్, బిజెపి తదితర పార్టీల నాయకులు రాజకీయాలకతీతంగా హాజరుకావాలని వారు విజ్ఞప్తి చేశారు. మాదిగలు, ఉప కులాల వారు డప్పులతో వచ్చి దరువు వేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో పగుడాల ఉమేష్ తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న మాజీ వైస్ ఎంపిపి గడ్డం వెంకటేశ్

తెలంగాణ సుస్థిర అభివృద్ధికి నిదర్శనంగా కేంద్ర బడ్జెట్
-రాష్ట్ర బిజెపి నాయకుడు బొక్క బాల్ రెడ్డి

అత్తాపూర్ ఫిబ్రవరి5,ప్రభాతవార్త : తెలంగాణ ప్రగతి,సమగ్ర,సుస్థిర అభివృద్ధికి నిదర్శనంగా ఈ ఏడాది కేంద్ర బడ్జెట్ లో కేటాయింపులు ఉన్నాయని తెలంగాణ బీజేపీ నాయకుడు బొక్క బాల్ రెడ్డి పేర్కొన్నారు. కేంద్ర ప్రాయోజిత పథకాల అమలుకి 14 వేల కోట్లు ఇవ్వడం ద్వారా ప్రతి ఇంటికి లబ్ధి చేకూరేలా బడ్జెట్ కేటాయింపులు జరిగాయని పేర్కొన్నారు. కేంద్ర బడ్జెట్ పై హర్షం వ్యక్తం చేస్తూ బాల్ రెడ్డి ఆధ్వర్యంలో రాజేంద్రనగర్‌లో నరేంద్రమోడీ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు.అనంతరం బాల్ రెడ్డి మాట్లాడుతూ.... అమలు కానీ హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధి చేతకాక ప్రజల్ని కష్టపాలు చేస్తుందని అన్నారు.తెలంగాణ ప్రతి ప్రజానీకానికి సొంత ఇల్లు ఉండాలి అని ప్రధానమంత్రి ఆవాస్ యోజన కింద 2.5 లక్షల ఇళ్లను కేంద్రం మంజూరు చేసింది అన్నారు. కాజీపేట కోచ్ ఫ్యాక్టరీ,జహీరాబాద్ కి ఇండస్ట్రియల్ స్మార్ట్ సిటీ,రోడ్ల అభివృద్ధికి నిధులు,స్మార్ట్ సిటీ మిషన్ కి నిధులు ఇలా ఎన్నో ఉపయోగపడే కేటాయింపులు జరిపారు అన్నారు.సాక్షాత్తు మంత్రులే కమషన్‌లు తీసుకుంటున్నారని ఆరోపించారు. సొంత పార్టీ ఎమ్మెల్యే లు మీటింగ్ లు పెట్టుకోవడంతో ఏం చేయాలో తెలియని కాంగ్రెస్ నాయకులు బడ్జెట్ కోసం అవాకులు చెవాకులు మాట్లాడుతున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో బాబు రావు సదానందం క్రాంతి బాలకృష్ణ సందీప్ శ్రీనివాస్ రెడ్డి పద్మ సప్న సరితమల్లేష్ వంశీ కిరణ్ మరియు బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు

లక్ష డప్పులు, వెయ్యి గొంతులు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

అత్తాపూర్ ఫిబ్రవరి5, ప్రభాతవార్త : లక్ష డప్పులు, వెయ్యి గొంతులు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని హైదర్‌గూడ బాబు జగ్జీవన్ రామ్ కమ్యూనిటీ యువకులు పేర్కొన్నారు.బుధవారం రాజేంద్రగన్ సర్కిల్ పరిధిలోని బాబు జగ్జీవన్ రామ్ కమ్యూనిటీ హాల్ లో మందకృష్ణ మాదిగ పిలుపుమేరకు ఈనెల 9 జరిగే లక్ష డబ్బులు వెయ్యి గొంతులు కార్యక్రమానికి హైదర్గూడా గ్రామం నుండి పెద్ద ఎత్తున తరలివెళ్లాలని పిలుపునిచ్చిచారు. ఈ కార్యక్రమంలో యువకులు, పాల్గొన్నారు.

క్రీడలతో ఆరోగ్యవంతులుగా ఉంటారు : ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి

స్పోర్ట్ మీట్ ను ప్రారంభిస్తున్న సబితా ఇంద్రారెడ్డి

హుడా కాంప్లెక్, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త: విద్యార్థులు చిన్నప్పటినుండే క్రీడలను అలవాటు చేసుకుంటే జీవితాంతం ఆరోగ్యవంతులుగా ఉంటారని మాజీ మంత్రి ,మహేశ్వరం నియోజకవర్గ శాసన సభ్యురాలు పటోళ్ల సబితా ఇంద్రారెడ్డి అన్నారు. బుధవారము సరూర్ నగర్ స్టేడియంలో బడ్జెట్ స్కూల్స్ మేనేజ్మెంట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన స్పోర్ట్స్ మీట్ 2025 కు ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. క్రీడలను పాఠశాల యాజమాన్యం ప్రోత్సహించాలని అన్నారు. ఇలాంటి క్రీడలను ఏర్పాటు చేయడం వల్ల విద్యార్థులలో పోటీ తత్వం పెరుగుతుందని అన్నారు. ఈ పాఠశాలలో పలు పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ యాంటీ నార్కోటిక్స్ డ్రగ్ బ్యూరో డిఎస్పి సుబ్బరామిరెడ్డి, జిల్లా క్రీడా అధికారి వెంకటేశ్వరరావు, బడ్జెట్ స్కూల్స్ మేనేజ్మెంట్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు శ్రీపతి శేఖర్ రెడ్డి, జిల్లా అధ్యక్షుడు నారాయణరెడ్డి, జిల్లా ట్రెజరర్ శ్రీనివాస రావు, మీన్నేదర్ రావు, శ్రీనివాస్ రెడ్డి, దేవేందర్ గౌడ్, మధుసూదన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా దేవసేన సమేత సుబ్రహ్మణేశ్వరస్వామి కళ్యాణోత్సవం

శ్రీ అభయాంజనేయస్వామి ఆలయంలో శ్రీ వల్లి దేవసేన సమేత సుబ్రహ్మణేశ్వరస్వామి కళ్యాణోత్సవం దృశ్యం.

ఉప్పల్, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త : ఉప్పల్ ఎన్‌జిఆర్ఐ వద్ద ఉన్న శ్రీ అభయాంజనేయస్వామి ఆలయంలో శ్రీ వల్లి దేవసేన సమేత సుబ్రహ్మణేశ్వరస్వామి కళ్యాణోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఆలయ కార్యనిర్వహణ కార్యదర్శి వెంకన్న, ఆలయ కమిటి నేతలు కట్టా నాగయ్య, వెంకట్‌రెడ్డి, నరసింహా,అంజయ్య, ఆలయ పండితులు రవీంద్రశర్మ తదితరుల ఆధ్వర్యంలో ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ శ్రీ అంజనేయస్వామి ఆలయంలో ప్రతి ఏటా ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలువురు ఆలయ కమిటి నేతలు, భక్తులు పాల్గొన్నారు.

ఉప్పల్ ఎఎంహెచ్‌ఒగా డా.రంజిత్ బాధ్యతలు స్వీకరణ

ఉప్పల్, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త : ఉప్పల్ ఎఎంహెచ్‌ఒగా డా. రంజిత్ బాధ్యతలు చేపట్టారు. ఈ మేరకు బుధవారం చిలుకా నగర్ వార్డు కార్యాలయంలో కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ కలిసి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో బన్నాల గీత మాట్లాడుతూ ఉప్పల్ సర్కిల్‌లో పారిశుధ్య నిర్వహణకు తమ వంతు కృషి చేయాలని కోరారు. ప్రజల కోసం పనిచేసే వారికి తగు గుర్తింపు ఉం టుందన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు బిఆర్ఎస్ పార్టీ నేతలు పాల్గొన్నారు.

ఉప్పల్ ఎఎంహెచ్ఒ బాధ్యతలు చేపట్టిన డా.రంజిత్‌ను సత్కరిస్తున్న కార్పొరేటర్ బన్నాల గీత తదితరులు

ఉప్పల్‌లో పుట్‌పాత్‌లపై తొలగింపునకు రంగం సిద్ధం

ఉప్పల్ సర్కిల్ కార్యాలయంలో జరిగిన సమీక్ష సమావేశంలో పాల్గొన్న డిసి అంజనేయులు, సిఐ ఎలక్షన్‌రెడ్డి తదితరులు

ఉప్పల్, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త : ఉప్పల్ సర్కిల్ కార్యాలయంలో బుధవారం డిప్యూటి కమిషనర్ అంజనేయులు ఆధ్వర్యంలో వివిధ శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో డిసి అంజనేయులుతోపాటు, సిఐ ఎలక్షన్‌రెడ్డి, టిపిఒ టిపిఎస్ సురేష్, ఇతర అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఉప్పల్ సర్కిల్‌లో పుట్‌పాత్ డబ్బాలను తొలగించేందుకు తగు చర్యలు తీసుకుంటున్నామని, పుట్‌పాత్‌లను శుభ్రంగా ఉండాలని సూచించారు. అన్ని ప్రాంతాల్లో ఉన్న పుట్‌పాత్ ఆక్రమణలను స్వయంగా తొలగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పలువురు అధికారులు పాల్గొన్నారు.

విద్యార్థులు సృజనాత్మకతను పెంచుకోవాలి

హయత్‌నగర్, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త: విద్యార్థులు సృజనాత్మకతను పెంచుకుని నూతన ఆవిష్కరణలు చేయాలని హయత్‌నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డా.సురేష్‌బాబు అన్నారు. కళాశాలలో బుధవారం యూత్‌ఫర్ సోషల్ ఇంపాక్ట్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... యువత వ్యాపార దృక్పదం ఉన్న ఆలోచనలతో ఆదాయ మార్గాలను అన్వేషించుకోవాలని సూచించారు. యూత్‌ఫర్ సోషల్ ఇంపాక్ట్ పోర్టల్‌లో రిజిస్ట్రేషన్, విద్యార్థుల ఆలోచనలు సమర్పించడం గురించి కోఆర్డినేటర్ డా.యాదగిరి వివరించారు. కార్యక్రమంలో వైస్‌ప్రిన్సిపల్ వి.ఇందిర, అకాడమిక్ కోఆర్డినేటర్ బి.నరసింహ, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి డా.ఎస్.శారదాదేవి, నాగరాజు, వెంకట్ పాల్గొన్నారు.

సంత్ సేవాలాల్ జయంతి రోజు సెలవు దినంగా ప్రకటించాలి

సరూర్‌నగర్, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త: బంజారాల ఆధ్యాత్మిక గురువు సంత్ సేవాలాల్ మహరాజ్ జయంతి సందర్భంగా ఈ నెల 15వ తేదీని ప్రభుత్వ సెలవు దినంగా ప్రకటించాలని తెలంగాణ గిరిజన ఉద్యోగుల సంక్షేమ స ంఘం (టిఇజిఎ) కోరింది. సమాజంలో రుగ్మతలను రూపుమాపిన సేవాలాల్ గొప్ప మార్గదర్శకులను ఈ నేపథ్యంలో ఆయన జయంతిని అధికారికంగా నిర్వహించడంతో పాటు ఆ రోజు సెలవు దినంగా ప్రకటించ